ప్రజాశక్తి

ఆదివారం 9 మార్చి 2025 | 8 పేజీలు





ఎన్‌టిఆర్ | కృష్ణా

మహిళా సంక్షేమానికి పెద్దపీట

● మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి సుభాష్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : మహిళల భద్రత, గౌరవం, ఆర్థిక పరిపుష్టికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా ఇన్చార్జి మంత్రి, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మచిలీపట్నంలోని జడ్‌పి కన్వెన్షన్ హాల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఈ ఏడాది వార్షిక బడ్జెట్లో మహిళా సంక్షేమానికి బడ్జెట్లో రూ.4,392 కోట్లు కేటాయించామన్నారు. మహిళల్లో చదువుతో పాటు ప్రశ్నించేతత్వం పెరగాలన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమేనని, తల్లితండ్రులు తమ పిల్లలను లింగ వివక్ష లేకుండా అన్ని రంగాల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలన్నారు. కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి అమలు



చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి సుభాష్

చేస్తున్న సంక్షేమ అభివద్ధి పథకాలను ప్రతి మహిళ సభ్యునియోగం చేసుకోవాలన్నారు. ఎస్‌పి ఆర్.గంగాధరరావు మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించేందుకు, నేరాలు తగ్గించేందుకు 20 శక్తి టీములను ఏర్పాటు చేశామన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా 256 స్వయం సహాయక సంఘాలకు రూ.28.53 కోట్లు, శ్రీనిధి ద్వారా 3,863 స్వయం సహాయక సంఘాలకు రూ.120.20 కోట్లు, మెప్మా ద్వారా రాష్ట్రంలోని 43,660 మంది మహిళా లబ్ధిదారులకు బ్యాంకు రుణాల కింద రూ.686.58 కోట్లు, జిల్లాలోని 4,633 మంది బిసి, క ఆపు, ఇబిసి మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ నిమిత్తం.. బేసిక్ టైలరింగ్ ట్రైనింగ్ పథకం కింద రూ.11 కోట్లా 58 లక్షల 25 వేలను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా డిఆర్‌డిఎ, మెప్మా, వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్, పోలీస్ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేశాయి. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్‌డిఎ పీడీ వై.హరిహరనాథ్, మెప్మా పీడీ ఎ.సాయిబాబా, ఆర్‌డిఒ కె.స్వాతి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ వెంకట్రావు, ఐసిడిఎస్ పీడీ ఎంఎన్ రాణి, డిఎంఅండ్ హెచ్ఒ డాక్టర్ షర్మిష్ఠ పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధిలో నారీ శక్తి కీలకం

కలెక్టర్ లక్ష్మీశ, సిపి రాజశేఖరబాబు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అన్ని రంగాల్లో సమగ్రాభివద్ధికి నారీశక్తి కీలకమనిజిల్లా ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్‌సర్కిల్ వరకు సుమారు రెండువేల మందితో పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 3కే



స్టేడియం వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, సిపి రాజశేఖరబాబు

రన్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కలెక్టర్ లక్ష్మీశ, పోలీసు కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు జెండా ఊపి ప్రారంభించారు. డీసీపీలు గౌతమిషాలి, కేజీవీ సరిత, తిరుమలేశ్వరరెడ్డి, ఏబీటీఎస్ ఉదయరాణి, కృష్ణమూర్తి నాయుడు పాల్గొన్నారు. శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థుల డప్పు కళా ప్రదర్శన, చిన్నారుల స్కేటింగ్, మహిళా పోలీస్ (డ్రోన్ పైలెట్స్) డ్రోన్ షోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బెంజ్ సర్కిల్ వద్ద మహిళా పోలీసుల డ్రోన్ షోను తిలకించారు. ఈ కారక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు

సిపిఎం చైతన్య యాత్రలు ప్రారంభం

స్థానిక సమస్యలు తెలుసుకున్న నేతలు

ప్రజాశక్తి - యంత్రాంగం : మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన చేపట్టిన చైతన్య యాత్రలు శనివారం కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలో ప్రారంభమయ్యాయి. ఈచైతన్య యాత్రల్లో సిపిఎం నేతలు స్థానిక సమస్యలను గుర్తించడంతోపాటు ఆయా సమస్యల గురించి ప్రజల నుండి వివరాలు తెలుసుకుంటున్నారు. అలాగే ఎన్నికల సమయంలో టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ 6 పథకాల అమలులో వైఫల్యాలను ఎండగడుతున్నారు. కృష్ణాజిల్లా గన్నవరం ముస్తాబాదలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు తదితరులు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను నేతల దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో టిడ్కో గృహాలను పార్టీ నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం తదితరులు పరిశీలించారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ రాణిగారితోట, తారకరామ నగర్లలో చేపట్టిన చైతన్య యాత్రలో తూర్పు సిటీ కార్యదర్శి పి.కృష్ణ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

సచివాలయ ఉద్యోగులపై సర్వేల ఒత్తిడి

ఎపి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి : గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై సర్వేల ఒత్తిడి పెరిగిపోయిందని ఎపి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.గోపిచంద్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తగిన సమయం ఇవ్వవకుండానే వివిధ సర్వేలను ఏకకాలంలో పూర్తి చేయాలని ఒత్తిడి తీసుకు రావడంతో సచివాలయ ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. సీనియర్ ఐఎఎస్‌లతో కమిటీ ఏర్పాటు చేసి సచివాలయ ఉద్యోగులకు స్పష్టమైన సర్వీసు రూల్స్‌ను రూపొందించిన తర్వాతే సచివాలయాల రేషనలైజేషన్ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

విజయవాడ పాత బస్టాండ్ నుండి ప్రదర్శన నిర్వహిస్తున్న మహిళలు



మహిళలపై కొనసాగుతున్న వివక్ష

మహిళల ప్రదర్శనలో వివిధ సంఘాల నేతలు

ప్రజాశక్తి - విజయవాడ : మహిళలు నేటికీ అనేక రంగాల్లో వివిధ రూపాల్లో వివక్షకు గురవుతున్నారని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడలో ఐద్వా, శ్రామిక మహిళా సంఘం (సిఐటియు), యుటిఎఫ్ ఆధ్వర్యాన ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించారు. ముందుగా పాత బస్టాండ్ నుండి ప్రారంభమైన ప్రదర్శన ఏలూరు రోడ్డు మీదుగా లెనిన్ సెంటర్‌కు చేరుకుంది. అనంతరం లెనిన్ సెంటర్‌లో ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి, శ్రామిక మహిళా కన్వీనర్ ఎ.కమల అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సభలో డి.రమాదేవి, ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం అనేక రంగాల్లో అమలు కావటంలేదన్నారు. మహిళలు, చిన్నారులపై అకత్యాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. టిడిపి కూటమి నేతలు ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ 6 పథకాలను అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలైనా ఇంకా అమలు చేయడంలేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం మాటమార్చి జిల్లాలకే పరిమితం చేస్తామని చెప్పటం మహిళలను మోసగించడమే అవుతుందన్నారు. ప్రదర్శనలో పలువురు మహిళలు కోలాట నృత్యాలు ప్రదర్శిస్తూ ముందుకు ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు కె.సుబ్బరావమ్మ, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, యుటిఎఫ్ జిల్లా నాయకురాలు లీల, ఐద్వా నాయకులు గాదె ఆదిలక్ష్మి, షకీల, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, దుర్గారావు, సోమేశ్వరరావు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతితోనే సమాజాభివృద్ధి : మల్లాది విష్ణు

ప్రజాశక్తి - విజయవాడ : మహిళాభ్యున్నతితోనే సమాజాభివృద్ధి సాధ్యమని విజయవాడ సెంట్రల్ మాజీ ఎంఎల్ఎ మల్లాది విష్ణు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగరంలోని ఆంధ్రప్రభ కాలనీ జనహిత సదనంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మల్లాది విష్ణు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న మల్లాది విష్ణు

శైలజా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో మహిళల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు.

మహారాజశ్రీ జ్యుడీష్యల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ మరియు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారు న్యాయస్థానం, శృంగవరపుకోట
I.A.151/2024 in O.S.39/2024

Between:-
శ్రీమతి కిలారి బంగారమ్మ .....వాది
And:
శ్రీమతి నమ్మి అప్పయ్యమ్మ మరియు ముగ్గురు .....ప్రతివాదిలు

ప్రతివాది నెం. 3:
శ్రీమతి కిలారి లక్ష్మీ, W/o అప్పల నాయుడు, వయసు 52 సం॥లు, సాయిరాం సెంటర్, తమ్మిన కృష్ణ స్ట్రీట్, విష్ణు కిరాణా షాప్, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్.

పై నెంబరు దావాలో యిందలి 3వ ప్రతివాది పై భూమి పంపకం నిమిత్తం పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు 3వ ప్రతివాది అయిన మీరు కోర్టువారు ద్వారా నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్తా పత్రిక ద్వారా మీకు తెలియజేయమని తేది. **18-03-2025కి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా దినం పై కోర్టులో ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరు కావలెయును లేని యెడల మీ పరోక్షమందు తీర్మాణించబడునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారు ఉత్తర్వుల ప్రకారం //

వాయిదా తేది: 18-03-2025
తేది: 09-03-2025
విజయనగరం

గేదెల సత్యం
న్యాయవాది,
విజయనగరం,
సెల్: 9490462329.

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - విజయవాడ : వైయస్సార్ కాలనీ, దావ్చుయ్య కాలనీ, బుడమేరు, బందరు కాలువ పరిసర ప్రాంతాలలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. బుడమేరు కాలువలో ట్రక్సర్ మిషిన్ సహాయంతో గుర్రపుడెక్కలు తీయటమే కాకుండా, మలేరియా సిబ్బంది బోటు ద్వారా బందరు కాలువలో ఉన్న వ్యర్థాలను పరిశుభ్రపరిచారు. మరోవైపు డ్రోన్ సహాయంతో యం ఎల్ ఆయిల్ స్ప్రే చేశారు. ఈ కార్యక్రమంలో బయాలజీ సూర్యకుమార్ పాల్గొన్నారు.

262 మంది వాహనదారులకు జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టిబడిన 262 మందికి న్యాయస్థానం జరిమానా విధించింది. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం 1వ, 3వ, 6వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 262 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని ఏడో జ్యూడిషల్ కోర్ట్ కమ్ రైల్వే కోర్ట్‌లో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి ఆర్.వి.ఎస్. శర్మ ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రూ.26.20 లక్షల మేర జరిమానా విధించారు. 262 మందిలో 2025లో 115 మంది, 2024లో 136 మంది, 2023లో 11 మంది పట్టుబడ్డారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, వణుకూరు

ఆర్.ఓ.సి. నెం. 22/2024 తేది : **05-03-2025**

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, వణుకూరు గ్రామపంచాయతీ నందు ఈ దిగువ చూపిన షెడ్యూలు ద్వారా పనులు నిర్వహణ 2025-26 సం॥నకు కాంట్రాక్టు ఏజెన్సీ ద్వారా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది.17-03-2025వ తేదీ సోమవారం ఉదయం 10 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు 3 గంటల వరకు హాజరైన టెండరుదార్లు సమక్షంలో తెరువబడును. సదరు టెండర్లు నందు పాల్గొనువారు నిర్ణీత ధరావత్తు చెల్లించి దాఖలు చేయవలెను. ఇతర షరతులు వివరములు పంచాయతీ కార్యాలయము పనివేళలలో తెలుసుకొనగలరు.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	కావల్సిన సిబ్బంది	ధరావత్తు
1,	2025-26 సం॥నకు 1. ప్రజారోగ్య నిర్వహణ ఎ) పారిశుధ్య కార్మికులు-18 బి) ట్రాక్టర్ డ్రైవర్-1 (ట్రక్ మరియు వాటర్ ట్యాంక్ డ్రైవర్)	19 మంది	5,000/-
2.	వీధి లైట్లు నిర్వహణ ఎ) ఎలక్ట్రీషియన్-1 బి) హెల్పర్ -1	2 మంది	
3.	మంచినీటి సరఫరా ఎ) ఫిట్టర్-1 బి) ట్యాంక్ ఆపరేటర్లు-2	3 మంది	
	మొత్తము	24	5,000/-

గమనిక : 1) నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును. 2) అనుభవము కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 3) పారిశుధ్య కార్మికులు వయస్సు 21 సం॥ నుండి 50 సం॥లు కలవారు అర్హులు.

సం/- వి.పద్మావతి దేవి, పంచాయతీ కార్యదర్శి,
వణుకూరు గ్రామపంచాయతీ,
పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా.

నా క్లయింటు అయిన బచ్చు అమర్‌నాథ్ తండ్రి (లేటు) రామారావు, డోర్.నెం. 23-6-14, కొమ్మావారి వీధి, సత్యనారాయణపురము, విజయవాడ సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు ది. 28-2-2025వ తేదీన విజయవాడ, కొమ్మావారి వీధి నుండి బాబురావు మేడ సెంటర్‌లో ఉన్న ఆఫీస్‌కు వెళ్ళుతుండగా మార్గము మధ్యలో నా క్లయింటు బండికి తగిలించిన కవరు పోయినది. అందులో నేను కొనుగోలు చేసిన ఆస్థి డాక్యుమెంటు నెం: 10440/2006 ఒరిజినల్ డాక్యుమెంటు ఉన్నది. సదరు డాక్యుమెంటు నెం: 10440/2006 ఎవరికైనను దొరికన దానిని ఈ క్రింది చిరునామాకు అందచేయగలరు. దానిపై ఎవరూ ఎటువంటి, క్రిమినల్, సివిల్ చర్యలు అది నా క్లయింటును బైండు చేయ జాలరు. **షెడ్యూలు:** కృష్ణాజిల్లా, విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి తాలూకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ తాలుకా, అసిస్మెంటు నెం: 18202ఎ, డోర్.నెం. 23-31-3/బి **తూర్పు:** ఉప్పలపాటి చిన చెంచంరాజు గారి ఆస్థి 43.6లు, **దక్షిణం:** దాట్ల రామరాజు గారు యితరులకు విక్రయించిన ఆస్థి 73.2లు, **పడమర:** కొమ్మావారి వీధి అనేప మునిసిపల్ రోడ్ 43.8లు, **ఉత్తరం:** రుద్రరాజు వెంకట్రామ రాజు గారి ఆస్థి 71.8లు ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ.3.51లు లేక చ.మీ. 293.48ర్లు స్థలము షెడ్యూలు బి: సదరు ఎ షెడ్యూలు దాఖలా స్థలములో నిర్మించ బడుతున్న శ్రీసాయి నిలయం నందలి థర్డు ఫ్లోరులోని ఫ్లాట్‌కు **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** మెట్లు కొంత, బాల్కనీ కొంత, యీ నాలుగు హద్దుల మధ్య చ.అ. 1408 లు ప్లింత్ రియా గలిగిన థర్డు ఫ్లోరులోని ప్లాట్.

గొట్టం వినోద్ కుమార్, అడ్వకేట్
గాంధీనగర్, విజయవాడ-520003
సెల్ నెం: 83093 76446

In The Court of The IXth Addl.District Judge: Machilipatnam
E.P 1116/23 in O.P 18/2012

Between:-
M/s.Manappuram Finance Ltd,
Rep by its Junior /Manager/Authorized Agent, Machilipatnam ...D.H.R
and
Ponnuri Rajeswari and another ...J.D.R□s
To,
J.D.R.No.2:-
Ponnuri Rajesh, S/o. Krishna, D.No.3/2, Inagudurupeta, Machilipatnam, Krishna District.

పై నెంబరు E.Pను D.H.R డిక్రీ బాకీని వసూళ్ళు జరిపించుకొనే నిమిత్తం J.D.R.No.2 పై దాఖలు చేసుకొని యున్నారు. సదరు J.D.R.No.2 కు ఎన్నిసార్లు Order 21 Rule 37 నోటీసులు పంపిననూ తీసుకొనని కారణంగా శ్రీ కోర్టు వారు ఈ పబ్లికేషన్ ఆర్డరు చేయుచూ ది.07-04-2025 వ తేదీన ఉ॥ 10-30 ని॥లకు J.D.R.No.2 స్వయంగా గాని లేదా అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెల్పుకొనవలెను.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

కొటారి శ్రీనివాసరావు,
ADVOCATE FOR D.H.R
PATAMATA, VIJAYAWADA-10
Cell No.9440518900.

In The Court of The Hon□ble IXth Addl.District Judge: Machilipatnam
E.P 416/24 in O.P 633/2011

Between:-
M/s.Manappuram Finance Ltd,
Rep by its Junior /Manager/Authorized Agent, Machilipatnam ...D.H.R
and
Udumula Rathaiah and another ...J.D.R□s
To,
J.D.R.No.1:-
Udumula Rathaiah, S/o. Lakshmipathi, Inagudurupeta Police Station Beside Road, Kabela Road, Near Rice Mill, Inagudurupeta, Machilipatnam, Krishna District.

పై నెంబరు E.Pను D.H.R డిక్రీ బాకీని వసూళ్ళు జరిపించుకొనే నిమిత్తం J.D.R.No.1 పై దాఖలు చేసుకొని యున్నారు. సదరు J.D.R.No.1 కు ఎన్నిసార్లు Order 21 Rule 37 నోటీసులు పంపిననూ తీసుకొనని కారణంగా శ్రీ కోర్టు వారు ఈ పబ్లికేషన్ ఆర్డరు చేయుచూ ది.20-03-2025 వ తేదీన ఉ॥ 10-30 ని॥లకు J.D.R.No.1 స్వయంగా గాని లేదా అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెల్పుకొనవలెను.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

కొటారి శ్రీనివాసరావు,
ADVOCATE FOR D.H.R
PATAMATA, VIJAYAWADA-10
Cell No.9440518900.

గ్రామపంచాయతీ కార్యాలయం, రామచంద్రాపురం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2025 తేది : **7-03-2025**

కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, రామచంద్రాపురం గ్రామపంచాయతీలో ఈ దిగువ తెలిపిన కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు ఒక సంవత్సర కాలం పనిచేయుటకు ది. 19-3-2025 ఉదయం 11-30 గం.లకు సీల్డు టెండర్లు, కార్యదర్శి గాని, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడి అదేరోజు గం. 12-00 లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయదలచిన వారు టెండరు తేదీకి ఒక రోజు ముందుగానే టెండరు షెడ్యూలు రూ.50/-లు చెల్లించి షెడ్యూలు పొందవలెను. ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొన వలెను.

వ.నెం.	పనివివరము	టెండరు ధరావత్తు
1.	గ్రామపంచాయతీ ఏరియాలో రక్షిత మంచినీటి మోటారు ఆపరేటర్ పనికి (1)	రూ.1000/-
2.	గ్రామపంచాయతీ ఏరియాలో వీధి దీపముల రిపేరు పనికి (1)	రూ.1000/-
3.	గ్రామపంచాయతీ ఏరియాలో స్వీపర్ పనికి (1)	రూ.1000/-

కార్యదర్శి నోట్ :
1) కాంట్రాక్టు లేబరు తనకు అప్పగించిన పనిని మొదలు పెట్టకపోయినా, పనిమధ్యలో మానివేసినా తాను చెల్లించిన డిపాజిట్ తిరిగి చెల్లించబడదు.
2) సీల్డు టెండర్లు ఆమోదించుటకు, లేదా తిరస్కరించుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
3) టెండరు దాఖలు చేయువారు గ్రామపంచాయతీ వారు విధించు షరతులకు లోబడి టెండరు దాఖలు చేయవలెను.
4) గతంలో పంచాయతీ నందు పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
5) గ్రామపంచాయతీ నిదులను బట్టి పేమెంటు చేయబడును.

సం/- యస్.యస్.వి.రోహిత్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, రామచంద్రాపురం.

సం/- శ్రీ వాక రమేష్,
సర్పంచ్
గ్రామపంచాయతీ, రామచంద్రాపురం.

గ్రామపంచాయతీ కార్యాలయం, అశ్వరావుపాలెం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2025 తేది : **7-03-2025**

కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, అశ్వరావుపాలెం గ్రామపంచాయతీలో ఈ దిగువ తెలిపిన కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు ఒక సంవత్సర కాలం పనిచేయుటకు ది. 15-3-2025 ఉదయం 11-30 గం.లకు సీల్డు టెండర్లు, కార్యదర్శి గాని, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడి అదేరోజు గం. 12-00 లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయదలచిన వారు టెండరు తేదీకి ఒక రోజు ముందుగానే టెండరు షెడ్యూలు రూ.50/-లు చెల్లించి షెడ్యూలు పొందవలెను. ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొన వలెను.

వ.నెం.	పనివివరము	టెండరు ధరావత్తు
1.	గ్రామపంచాయతీ ఏరియాలో రక్షిత మంచినీటి మోటారు ఆపరేటర్ పనికి (1)	రూ.1000/-
2.	గ్రామపంచాయతీ ఏరియాలో వీధి దీపముల రిపేరు పనికి (1)	రూ.1000/-
3.	గ్రామపంచాయతీ ఏరియాలో స్వీపర్ పనికి (1)	రూ.1000/-

కార్యదర్శి నోట్ :
1) కాంట్రాక్టు లేబరు తనకు అప్పగించిన పనిని మొదలు పెట్టకపోయినా, పనిమధ్యలో మానివేసినా తాను చెల్లించిన డిపాజిట్ తిరిగి చెల్లించబడదు.
2) సీల్డు టెండర్లు ఆమోదించుటకు, లేదా తిరస్కరించుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
3) టెండరు దాఖలు చేయువారు గ్రామపంచాయతీ వారు విధించు షరతులకు లోబడి టెండరు దాఖలు చేయవలెను.
4) గతంలో పంచాయతీ నందు పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
5) గ్రామపంచాయతీ నిదులను బట్టి పేమెంటు చేయబడును.

సం/- కుమారి కంచే ఉదయలక్ష్మి
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, అశ్వరావుపాలెం

సం/- శ్రీ పంద్రాజు నాగ వెంకట లంకమ్మ ప్రసాద్
సర్పంచ్
గ్రామపంచాయతీ, అశ్వరావుపాలెం

గ్రామపంచాయతీ కార్యాలయం, ఏడ్లంక

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2025 తేది : **7-03-2025**

కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, ఏడ్లంక గ్రామపంచాయతీలో ఈ దిగువ తెలిపిన కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు ఒక సంవత్సర కాలం పనిచేయుటకు ది. 17-3-2025 ఉదయం 11-30 గం.లకు సీల్డు టెండర్లు, కార్యదర్శి గాని, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడి అదేరోజు గం. 12-00 లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయదలచిన వారు టెండరు తేదీకి ఒక రోజు ముందుగానే టెండరు షెడ్యూలు రూ.50/-లు చెల్లించి షెడ్యూలు పొందవలెను. ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొన వలెను.

వ.నెం.	పనివివరము	టెండరు ధరావత్తు
1.	గ్రామపంచాయతీ ఏరియాలో రక్షిత మంచినీటి మోటారు ఆపరేటర్ పనికి (1)	రూ.1000/-
2.	గ్రామపంచాయతీ ఏరియాలో వీధి దీపముల రిపేరు పనికి (1)	రూ.1000/-

కార్యదర్శి నోట్ :
1) కాంట్రాక్టు లేబరు తనకు అప్పగించిన పనిని మొదలు పెట్టకపోయినా, పనిమధ్యలో మానివేసినా తాను చెల్లించిన డిపాజిట్ తిరిగి చెల్లించబడదు.
2) సీల్డు టెండర్లు ఆమోదించుటకు, లేదా తిరస్కరించుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
3) టెండరు దాఖలు చేయువారు గ్రామపంచాయతీ వారు విధించు షరతులకు లోబడి టెండరు దాఖలు చేయవలెను.
4) గతంలో పంచాయతీ నందు పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
5) గ్రామపంచాయతీ నిదులను బట్టి పేమెంటు చేయబడును.

సం/- యస్.యస్.వి.రోహిత్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, ఏడ్లంక

సం/- శ్రీమతి పాలెపు సామ్రాజ్యం
సర్పంచ్
గ్రామపంచాయతీ, ఏడ్లంక

గ్రామపంచాయతీ కార్యాలయం, దక్షిణ చిరువోలులంక

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2025 తేది : **7-03-2025**

కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, దక్షిణచిరువోలులంక గ్రామపంచాయతీలో ఈ దిగువ తెలిపిన కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు ఒక సంవత్సర కాలం పనిచేయుటకు ది. 18-3-2025 ఉదయం 11-30 గం.లకు సీల్డు టెండర్లు, కార్యదర్శి గాని, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడి అదేరోజు గం. 12-00 లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయదలచిన వారు టెండరు తేదీకి ఒక రోజు ముందుగానే టెండరు షెడ్యూలు రూ.50/-లు చెల్లించి షెడ్యూలు పొందవలెను.ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొన వలెను.

వ.నెం.	పనివివరము	టెండరు ధరావత్తు
1.	గ్రామపంచాయతీ ఏరియాలో రక్షిత మంచినీటి మోటారు ఆపరేటర్ పనికి (1)	రూ.1000/-
2.	గ్రామపంచాయతీ ఏరియాలో వీధి దీపముల రిపేరు పనికి (1)	రూ.1000/-

కార్యదర్శి నోట్ :
1) కాంట్రాక్టు లేబరు తనకు అప్పగించిన పనిని మొదలు పెట్టకపోయినా, పనిమధ్యలో మానివేసినా తాను చెల్లించిన డిపాజిట్ తిరిగి చెల్లించబడదు.
2) సీల్డు టెండర్లు ఆమోదించుటకు, లేదా తిరస్కరించుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
3) టెండరు దాఖలు చేయువారు గ్రామపంచాయతీ వారు విధించు షరతులకు లోబడి టెండరు దాఖలు చేయవలెను.
4) గతంలో పంచాయతీ నందు పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
5) గ్రామపంచాయతీ నిదులను బట్టి పేమెంటు చేయబడును.

సం/- శ్రీమతి తోట జాహ్నవి
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, దక్షిణ చిరువోలులంక

సం/- శ్రీ సనకా సుబ్రహ్మణ్యం
సర్పంచ్
గ్రామపంచాయతీ, దక్షిణ చిరువోలులంక

కొండగట్టు ప్రజల సమస్యలు పరిష్కరించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు
- ముస్తాబాదలో ప్రజా చైతన్య యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : ముస్తాబాద్ పంచాయితీ పరిధిలో ఉన్న హైస్కూల్ ఎదుట వున్న కొండగట్టుపై కనీస సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పాలకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు ధ్వజమెత్తారు. శనివారం సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కొండగట్టుపై ఉన్న అన్ని బజార్లు తిరిగి ప్రజలను కలుసుకొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీధిలైట్లు లేకపోవడంతో చీకట్లో ఉంటున్నామని మహిళలు వాపోయారు. ఓట్లు వేయించుకుంటున్నారు గానీ రోడ్లు వేయడం లేదని, ఇళ్ల పట్టాలు ఇవ్వడం లేదని ప్రతి ఒక్కరూ నాయకుల వద్ద చెప్పుకొని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు బిల్లుల మోతతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. విద్యుత్ స్తంభాలు వేయడం లేదని చెప్పారు. ఈ సమస్యలన్నీ నమోదు చేసుకున్న నాయకులు అధికారుల దష్టికి తీసుకువెళతామని తెలిపారు. కూడలి సెంటర్లో జరిగిన సభలో నరసింహారావు మాట్లాడుతూ.. కొన్నిళ్లుగా పేదలు కొండగట్టు పై ఇల్లు నిర్మాణం చేసుకొని ఉంటున్న వారికి పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు. అనేకసార్లు ఆందోళనలు చేసి వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకున్న పరిస్థితి లేదని మండిపడ్డారు. నిత్యం ప్రజలు ప్రధానమైన తాగునీరు, రోడ్లు, రోడ్లు వంటి సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను నేరుగా కలుసుకొని వారి నుంచి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం పై పోరాటం చేయడానికి సిపిఎం ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలు పోరాటం చేస్తేనే పాలకులు దిగివచ్చి సమస్యలు పరిష్కరిస్తారని చెప్పారు. పేదలు అడిగేది గొంతెమ్మ కోరికలు కాదని, పంచాయతీ పాలకవర్గం ఇప్పటికైనా తీరు మార్చుకొని కొన్ని ప్రాథమిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, కళ్ళం రాంబాబు, కైలే ఏసుదాసు, సరస్వతి, ఆంతోని, సౌరి, సూరగాని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలి : సిపిఎం



టిడ్కో గృహాలు పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలంలోని రుద్రవరం గ్రామంలో గత ప్రభుత్వాలు టిట్కో జి ప్లస్ త్రీ పేరుతో నిర్మించిన ఇళ్ల ప్లాట్లను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సమస్యలపై ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మచిలీపట్నం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో రుద్రవరంలోని టీడ్కో జి ప్లస్ త్రీ ఇళ్ల ప్లాట్ లను పరిశీలించారు. సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత 2017 సంవత్సరం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న సందర్భంలో సుమారుగా 6000 మందికి టిట్కో ప్లాట్లు కేటాయిస్తామని ఒక్కొక్క లబ్ధిదారుల నుండి 25 వేల రూపాయలు, 12,500 మరియు 500 రూపాయలు ఆనాడు మున్సిపల్ అధికారులు వసూలు చేశారన్నారు. గత ప్రభుత్వం సుమారుగా 2000 కుటుంబాలకు మాత్రమే ప్లాట్ల నిర్మాణం పూర్తి చేసిందన్నారు. ప్రస్తుతం నిర్మాణం పూర్తయి అనేక సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న ప్లాట్‌లను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కమిటీ నగర సభ్యులు చిరువోలు జయరావు, సిపిఎం నగర కమిటీ సభ్యులు టి చంద్రపాల్, ఎండి యూనస్, తమ్ము చాందిని దుర్గ, డివైఎఫ్ఐ నాయకులు టి యువ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు సాయం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నంలోని స్థానిక మూడు స్తంభాల సెంటర్లో గురువారం జరిగిన అగ్ని ప్రమాదం కారణంగా కట్టుబట్టలతో మిగిలిన మూడు కుటుంబాలకు మచిలీపట్నం నార్త్ రెవిన్యూ సిబ్బంది శనివారం మూడు వేల రూపాయలు నగదు, 25 కేజీలలు బియ్యం, పంచదార, కందిపప్పు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పేటేటి సత్యనారాయణ, పిడిఎస్ డిటి కె సుభాన్, వి ఆర్ ఓ లు రమాదేవి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



అగ్నిప్రమాద బాధితులకు సాయం చేస్తున్న దృశ్యం

చిన్నారులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి- గుడ్లవల్లేరు : ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన పోటీలలో వకత్వ పోటీలో మండలంలోని అంగలూరు ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న దావులూరి ఆలీ మోన్స రెండవ స్థానం సాధించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ బాలాజీ, ఏ స్పీ, జె సి, జడ్పి ఛైర్మెన్ ఉప్పాల హారిక ల చేతుల మీదుగా జిల్లా పరిషత్ హాల్ మచిలీపట్నం లో అవార్డులు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల ఎంఈఓ 1,2లు జి జగన్ మోహనరావు, గోపాల రావు, ఉపాధ్యాయుడు విజేతను అభినందించారు.



బహుమతులు అందిస్తున్న మంత్రి

అల్లుకుపోయిన నిర్లక్ష్యం



పేరుకుపోయిన గుర్రపు డెక్క

- ఏలూరు కాలువ నిండా గుర్రపుడెక్క
- కాలువ నిర్వహణ పనులు మరిచిన అధికారులు
- 1.15 లక్షల ఎకరాలకు సాగునీరు, 86 చెరువులకు తాగునీటికి ఇదే ఆధారం

ప్రజాశక్తి-గన్నవరం : నియోజకవర్గంలోని ప్రధాన సాగునీటి వనరైన ఏలూరు కాలువ నిర్వహణ అధ్వానంగా తయారైంది. ప్రస్తుతం కాలువకు నీటిని ఆపారు. అయితే కాలువలో భారీగా గుర్రపు డెక్క పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డుగా మారింది. కాలువ గట్లు సైతం ముళ్లకంచెలు, పిచ్చిమొక్కలతో నిండిపోయి బలహీనంగా మారాయి. గత కొన్నే ళ్లుగా కాలువ నిర్వహణ విషయంలో ఇరిగేషన్ శాఖ అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా ఈ పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. ఫలితంగా ఇటీవల సంభవించిన వరదలకు పలుచోట్ల బలహీనంగా ఉన్న కాలువ గట్లకు గండ్లు పడి వందలాది ఎకరాలు ముంపునకు గురై పంట నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువ ప్రాధాన్యత పరిశీలిస్తే..ఏలూరు కాలువ ప్రకాశం బ్యారేజ్ నుంచి ప్రారం భమై విజయవాడ, గన్నవరం నియోజకవర్గం మీదుగా ఏలూరు వరకు సుమారు 65 కిలోమీటర్లు ప్రవహిస్తుంది. సుమారు 1,600 క్యూసెక్కుల నీటి ప్రవాహ సామర్థ్యం కలిగిన ఈ కాలువ కష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో 1.15 లక్షల ఎక రాలకు సాగునీరు, 86 చెరువులకు తాగునీటిని అం దిస్తుంది. గన్నవరం నియోజకవర్గంలోని డెల్టా గ్రామాలకు ఇదే ఏకైక నీటి వనరు. గత కొనేళ్లుగా ఏలూరు కాలువ నిర్వహణలో ఎటువంటి పురోగతి కనిపించడం లేదు. ఏటా ఖరీఫ్ సీజన్ మధ్యలో కాలువను కట్టేసి గుర్రపు డెక్క, నాచు తొలగింపు పనులను ఇరిగేషన్ అధికారులు చేపట్టేవారు. వ్యవ సాయ సీజన్లకు నీరు అందించే ప్రక్రియ ముగిసిన తర్వాత కాలువలోని వ్యర్థాలను తొలగించడం, గట్టులను బలపరిచే పనులు చేయడం అనవాయితీగా వస్తోంది.

శ్రద్ధచూపని అధికారులు..

అయితే కొంత కాలంగా కాలువ నిర్వహణపై అధి కారులు ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని రైతులు పేర్కొంటున్నారు. వేసవి అవసరాలకు అనుగుణం గా ఏలూరు కాలువ ద్వారా మంచినీటి చెరువులను నింపేందుకు త్వరలో నీటిని విడుదల చేయాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో కాల్వ నిండా గుర్రపు డెక్క దట్టంగా అల్లుకుపోవడంతో నీటి ప్రవాహానికి అడ్డం కిగా మారింది. దీనివల్ల తాగునీటి చెరువులను నిం పడం కష్టతరంగా మారుతుంది. దీనికితోడు కాలు వలో భారీగా వ్యర్థాలు కలవడం వల్ల నీరు కలుషితమ వుతోందని పరిసర గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి కాలువ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నారు. కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించడంతో పాటు రానున్న వేసవి లోనైనా బలహీనంగా ఉన్న కాలువ గట్లకు పూర్తిస్థా యిలో మరమ్మతులు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

గట్లను బలోపేతం చేయాలి

చిమట శ్రీనివాసరావు, రైతు, గన్నవరం,

దశాబ్ద కాలంగా ఏలూరు కాలువ నిర్వహణను ఎవరూ పట్టించుకోవడం కోవడం లేదు. ఫలితంగా కాలువ గట్లు బలహీనంగా మారాయి. ఇటీవల వరదలకు కేసరపల్లి వద్ద గట్టు తెగి వందలాది ఎకరాల వరి పొలాలు ముంపు బారినపడ్డాయి. దీనివల్ల చేతికి వచ్చిన పంట దెబ్బతిని తీవ్రంగా నష్టపోయాం. ఇప్పటికైనా ఇరిగేష న్, సాగునీటి సంఘాలు స్పందించి కాలువ గట్టు బలోపేతానికి చర్యలు తీసుకోవాలి.

కాలువలపై దృష్టి పెట్టాలి.. అంతోని, కేసరపల్లి, రైతు,

ఉమ్మడి కష్ణా, గోదావరి జిల్లాలో లక్షలాది ఎకరాల పంట పొలాలకు, వందలాది గ్రామాలకు సాగు, తాగునీరు అందిస్తున్న ఏలూరు కాలువ నిర్వహణపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు. గతంలోలా ప్రతి వేసవిలో కాలువ కట్టివేసిన తర్వాత నిర్వహణ పనులు చేపట్టాలి. కాలువలోని చెత్తాచె దారం తొలగించి, గట్లను బలోపేతం చేయాలి.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక గుడివాడ మందపాడు - చౌదరిపేట రైల్వేగేట్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి రైలు నుండి జారి పడి మృతి చెందినట్లు రైల్వే ఎస్.ఐ ఎం.షరీఫ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తి వయసు సుమారు 40-45 సంవత్సరాలు ఉంటాయని, గుర్తు తెలియని రైలు బండి నుండి జారిపడి బలమైన గాయాలు అవ్వడంతో గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసినవారు గుడివాడ ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని తన ప్రకటనలో తెలిపారు.

కప్పలదొడ్డిలో వరికుప్ప దగ్ధం



ప్రజాశక్తి గూడూరు : గూడూరు మండలం, కప్పలదొడ్డి గ్రామంలో శు క్రవారం రాత్రి పొలంలో నూర్పిళ్లకు సిద్ధంగా ఉన్న రెండు ఎకరాల వరి కుప్పను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం వల్ల పూర్తిగా దగ్ధమైంది. సుమారు రెండు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కప్పలదొడ్డి వైయస్సార్ కాలనీకి ఆనుకొని ఉన్న పంట పొలంలో ఇటివలే కోసిన వరి పంట కుప్పలను రైతులు నూర్పిళ్లకు సిద్ధంగా ఉంచారు. చేతికి వచ్చిన పంట ఇలా పూర్తిగా అగ్నికి కాలిపోయి బూడిదవడంతో రైతులు బోరున విలపించారు. అందె పోతురాజు అనే రైతు తన రెండు ఎకరాల భూమిని గత ఏడాది అప్పికట్ల లక్ష్మణరావు కు కౌలుకి ఇవ్వడంతో పంటను సాగు చేస్తూ ఉన్నాడు. స్థానిక రైతులు మచిలీపట్నం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా వారు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. స్థానిక రైతులు గూడూరు ఎస్సై సత్యనారాయణకు సమాచారం అందించగా ఆయన ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన సంఘటనను పరిశీలించిన తర్వాత రూరల్ సీఐ నాగేంద్రప్రసాద్ హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని బాధిత రైతులను ప్రమాదం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూలి పని చేసుకుని కాయకష్టం చేసుకునే తమకు ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకుంటున్నారు. వరికుప్పకు నిప్పు పెట్టిన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

ప్రదీప్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల మెయిన్ స్ట్రోక్ తో ఆకస్మికంగా మతి చెందిన కల్లేపల్లి దుర్గా నాగేశ్వర స్వామి ఆలయ కాంట్రాక్టు ఉద్యోగి బచ్చు ప్రదీప్ సంతాప సభ అవనిగడ్డ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ప్రదీప్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ చిన్ననాటి నుండి క్రీడామైదానంలో వ్యాయామం చేసే ప్రదీప్ ప్రతి ఒక్కరికి సుపరిచితుడని తాను మరణించి అవయవదానం చేయడం ద్వారా మరో ఎనిమిది లో జీవించి ఉన్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది తిమ్మన సుబ్బారావు, మాజీ అధ్యక్షులు రాఘవరావు, జూనియర్ కళాశాల విశ్రాంతి ప్రిన్సిపాల్ జీవో నాగభూషణం, న్యాయవాది పర్చూ రీ రాఘవేంద్రరావు, పీఈటీలు కోసూరి పూర్ణచంద్రరావు ఎంఈఓ టి రామదాసు, ఏఎస్ఐ గణేష్, విశ్రాంతి పీఈటి మాధవరావు, శంకర్రావు తదితరులు పాల్గొని ప్రదీప్‌కు నివాళులర్పించారు.



ప్రదీప్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



10 వరకు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబానికి, సమాజానికి సేవలు అందించాలని శ్రీ భవాని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెనిగళ్ళ చంద్రశేఖర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భవానీపురంలోని శ్రీ భవాని హాస్పిటల్‌లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన పలువురు మహిళలను సత్కరించారు. కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ భవాని హాస్పిటల్ చీఫ్ మెడికల్ అడ్మినిస్ట్రేటర్ ఎన్ పి. దిలీప్ కుమార్, పలువురు వైద్యులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



కట్టలేరు వంతెన నిర్మించాలి : ఎంఎల్‌సి కెఎస్

ప్రజాశక్తి-గంపలగూడెం: అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ (2018) నేపథ్యంలో గంపలగూడెం కట్టలేరు వంతెన శిథిలావస్థకు చేరి ధ్వంసమైన విషయాన్ని ఎమ్మెల్సీ కేఎస్ మరోసారి శాసనమండలిలో ప్రస్తావించారు. ఆయన శాసనమండలిలో మాట్లాడుతూ, గత 6 సంవత్సరాలుగా అనేక గ్రామాల ప్రజలు, రైతులు,విద్యార్థులు, యావత్తు జనజీవన స్రవంతి అతలాకుతలమవుతుందని గుర్తు చేశారు. ప్రభుత్వాలు మారినా, ఆ వంతెన నిర్మాణం చేపట్టకపోవడం దురదృష్టకరంగా పేర్కొంటూ, వెంటనే నిధులు మంజూరు చేసి, నిర్మాణ పనులు చేపట్టాలని లక్ష్మణ్ రావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై స్పందించిన ఆర్ అండ్ బి శాఖ అధికారులు మరోసారి స్పష్టమైన వివరాలతో అర్జీ చేయాలని లక్ష్మణ్ రావును కోరారు.

కుట్టు శిక్షణ ప్రారంభం

విజయవాడ : 27వ డివిజన్ రజక కళ్యాణమండపంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సెంటర్ ఫర్ అర్బన్, రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభించారు. ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని సామాజిక వేత్త మార్త్ రవణమ్మను శాలువాతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్, డివిజన్ ఇంచార్జ్ నవనీతం సాంబశివరావు పాల్గొన్నారు

విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుచున్న నిత్యాన్నదాన పథకానికి నందిగామ వాస్తవ్యులు ఈమారం భాస్కరరావు, రాజ్యలక్ష్మి దంపతులు రూ.25,116 లు ఆలయ కార్యనిర్వహణాధికారికి అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ ప్రధాన అర్చకులు తిరునగిరి రామకృష్ణమాచార్యులు ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి ఎం.కె.టి.ఎన్ వరప్రసాద్ తెలిపారు.

సీలింగ్ ఫ్యాన్లు, పరీక్ష ప్యాడ్‌లు అందజేత

ప్రజాశక్తి - మైలవరం : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ ఆధ్వర్యంలో శనివారం స్థానిక నారాయణ నగర్ లోని ఏపీ ట్రైబల్ స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు అవసరమైన సీలింగ్ ఫ్యాన్లు, పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఈ సందర్భంగా అందజేశారు. ముఖ్య అతిథిగా మేక శ్రీలత పాల్గొనగా, సర్పంచ్ మంజు భార్గవి, రాష్ట్ర కమిటీ సభ్యులు బొడ్డు శిరీష, ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి, సుధారాణి, విజయలక్ష్మి, ఝాన్సీ, గూడూరు నాగిరెడ్డి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, స్వచ్ఛంద, సేవా సంస్థలు, సంఘాల ఆధ్వర్యంలో కేక్‌లు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పలుచోట్ల విద్యార్థులకు, వారి తల్లులకు, ఉద్యోగినులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు, సత్కారాలు నిర్వహించారు.

విజయవాడ : నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి బెంజి సర్కిల్ వరకు సుమారు 2వేల మందితో (3కె రన్) ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ జి.లక్ష్మీశ, నగర పోలీసు కమిషనర్ ఎస్వి రాజ శేఖర బాబు, డిసిపిలు గౌతమి షాలి, కె.జి.వి.సరిత తిరుమలేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థినులు వాయించిన డప్పు వాయిద్యం, చిన్నపిల్లల స్కేటింగ్, మహిళా పోలీస్ (డ్రోన్ పైలెట్స్) చేసిన డ్రోన్ షోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం స్టేడియం నుండి జిల్లా కలెక్టర్, సిపి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అక్కడ నుండి బెంజ్ సర్కిల్ వరకు ర్యాలీగా నడుచుకుంటూ వెళ్లి బెంజ్ సర్కిల్ వద్ద మహిళా పోలీసులచే డ్రోన్ షో నిర్వహించిన అనంతరం ముగించారు. పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం బ్రాహ్మణ వీధిలోని ఎస్.ఆర్. కన్వెన్షన్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళా వాయిద్య కళాకారులతో కేశినేని జానకి లక్ష్మీ తెలుగు మహిళా నాయకులు స్వాగతం పలికారు. సభ అనంతరం కేశినేని జానకి లక్ష్మీని తెలుగు మహిళా నాయకులు సన్మానించారు. కేశినేని జానకి మంగళవాయిద్యాలు వాయించిన మహిళలను అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి పాల్గొన్నారు. కార్పొరేషన్ పరిధిలో గల మూడు జోనల్ కార్యాలయాల్లో 300కు పైగా మహిళా ఉద్యోగులు, కార్మికులను ఘనంగా సన్మానించారు. సత్యనారాయణపురంలోని సర్కిల్ 2, జోనల్ కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేషన్‌కు చెందిన వివిధ విభాగాల్లో పని చేస్తున్న మహిళా సిబ్బందికి ప్రశంసా పత్రాలు, గుర్తింపు బహుమతులు అందజేశారు. **మైలవరం :** స్థానిక టిడిపి కార్యాలయంలో, లక్కిరెడ్డిబాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, ఆరో వార్డులోని పాఠశాలలో మహిళా దినోత్సవం నిర్వహించారు. **విజయవాడ అర్బన్ :** జనసేన పార్టీ విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో 500 మంది మహిళలను పసుపు కుంకుమతో పాటు చీరలు పంపిణీ చేసి ఘనంగా సత్కరించారు. గాయత్రి నగర్ లోని ఒక ఫంక్షన్ హాల్‌లో తొలుత ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు మహిళలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. **విజయవాడ :** శ్రీ సెవెన్ హిల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సీతారాంపురంలో మహిళలకు, విద్యార్థుల తల్లులకు పోటీలు నిర్వహించారు. సాంప్రదాయ వస్త్రధారణ, పాటల పోటీ, అంత్యాక్షరి, ఆటల పోటీలు మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. **జగ్గయ్యపేట :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో విమలభాను ఫౌండేషన్ ఛైర్మన్ సామినేని విమల భాను అధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ బెస్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. **విస్సన్నపేట :** స్థానిక దుర్గా టైలర్స్‌లో ఐద్వా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విస్సన్నపేట మహిళా సంఘం మండల అధ్యక్షులు వినుకొండ రంగా రాణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్వాతి, ఉషాకుమారి, అనిత తదితరులు పాల్గొన్నారు. **కంచికచర్ల :** కంచికచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్వాడీ సిబ్బంది, వివిధ వంటకాలతో కూడిన స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఎంపిడిఒ లక్ష్మీ కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిపి షేక్ మలక్ బషీర్, జడ్పీటీసి వేల్పుల ప్రశాంతి ఎంపీటీసీలు, కంచికచర్ల సర్పంచ్ వేల్పుల సునీత పాల్గొన్నారు. ఎన్సి మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. **వన్‌టౌన్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 50వ డివిజన్లో సచివాలయం సిబ్బంది సానిటేషన్ వర్కర్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు ప్రారంభిస్తూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవిశంకర్, సచివాలయం అడ్మిన్ యూసఫ్, వెంకటేశ్వరరావు, ప్రవీణ్ . చంద్ర నాయక్, ఎం.దుర్గ, తదితరులు పాల్గొన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ స్మైల్స్ ఆధ్వర్యంలో కె.ఎల్.రావు నగర్ లోని రాకేష్ పబ్లిక్ స్కూల్‌లో వేడుకలు నిర్వహించి మహిళలను సత్కరించారు. ముఖ్య అతిథులుగా రీజనల్ చైర్‌పర్సన్ అన్నే కుసుమ, రాజమండ్రి నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.స్వరాజ్యలక్ష్మి పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ జడ్పీహెచ్ఎస్ గ్రౌండ్లో ప్రతిరోజు ఏరోబిక్స్ చేస్తున్న మహిళలు సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. డాక్టర్ లీల ప్రసాద్, శేఖర్ మాస్టారు, హెడ్ మాస్టారు శాఖమూరి శ్రీనివాసరావు , లాయర్ రంగారావు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు విలేకర్ల ప్రతినిధులతో ఇష్టాగోష్టి కార్యక్రమాన్ని శనివారం తన కార్యాలయంలో నిర్వహించారు. పోలీసుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. **విస్సన్నపేట :** విస్సన్నపేట మండలంలో పలుచోట్ల శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు కార్యాలయంలో మహిళ సిబ్బందిని ఘనంగా పట్టు శాలువాలతో సత్కరించి సన్మానించారు. స్థానిక లలిత సూపర్ మార్కెట్ ఆధ్వర్యంలో యాజమాన్యం కూడా సూపర్ మార్కెట్‌లో పనిచేసే మహిళా సిబ్బందిని ఘనంగా సత్కరించి సన్మానించారు. నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో, అన్ని గ్రామ పంచాయతీల్లో, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో నిర్వహించే అన్నసంతర్పణ కోసం ఆహారం తయారు చేస్తున్న వారిని మహిళలు, సంస్థ నిర్వాహకులు చాట్ల హన్న ఘనంగా సన్మానించారు. గౌరవ సలహాదారుడు ప్రత్తిపాటి పాల్ఇమ్మానుయేలు ద్వారా ప్రేమవిందు జరిగింది. **తిరువూరు :** ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో వేడుకలు జరిగాయి. మండల పరిషత్, పోలీస్ స్టేషన్, నగర పంచాయతీ, రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో, నాగార్జున, శ్రీనిధి, సిద్దార్థ, విజ్ఞాన తదితర పాఠశాలల్లో వేడుకలు నిర్వహించి మహిళా ఉద్యోగుల ను ఘనంగా సన్మానించారు. ఆర్డీఓ మాధురీ తన కార్యాలయ ఆవ రణలో వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. **వీరులపాడు :** అల్లూరు చౌటపల్లి పెద్దాపురం జయంతి వీరులపాడు బోడవాడ జమ్మవరం గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు గ్రామంలో వివిధ రంగాల మహిళలను ఘనంగా సత్కరించారు. నందిగామ పట్టణం బాబు జగజీవన్ రావ్ కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి హాజరయ్యారు. **కంచికచర్ల :** అమిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో వేడుకలు శనివారం నిర్వహించారు. కరస్పాండెంట్ కె.రామమోహన రావు, సెక్రటరీ రామ మోహన రావు మహిళలు శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు, ఐఎఎస్, ఐపిఎస్, భారత భద్రతా విభాగంలో సైతం మహిళలు ముందంజలో ఉన్నందుకు అభినందనలు తెలిపారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థునులకు ఈ సందర్భంగా ఆటల, పాటల పోటీలు, డాన్స్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, పోస్టర్ ప్రెజెంటేషన్స్ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం తరపున నగదు బహుమతులు ప్రశంసా పత్రాలు అందచేశారు.



గుండలలో నిర్వహించిన వేడుకలు

గుండలలో...

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని మోంట్ ఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యాన గుణదల ఆదర్శ కాలనీలో గృహ కార్మికుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ (డిడబ్ల్యుఎఫ్ఎపి) యూనియన్ సభ్యులు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎఆర్‌పియుకు చెందిన రావూరి సూయిజ్ మాట్లాడుతూ పనిలో ఏదైనా సమస్య ఉంటే మహిళా కమిషన్‌కుగానీ, తమకుగానీ ఫిర్యాదు చేయొచ్చని అన్నారు. న్యాయవాది అనుపమ మాట్లాడుతూ గృహ కార్మికులకు హింస, వేధింపులు వంటి సమస్యలపై అవగాహన కల్పించాలన్నారు. ఎంఎస్ఐ సిటీ కోఆర్డినేటర్ సిస్టర్ లోలిత టోపో మాట్లాడుతూ తాము అనేక ఏళ్లుగా గృహ కార్మికుల చట్టాల కోసం పనిచేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఫీల్డ్ కో ఆర్డినేటర్లు అన్నపూర్ణ, లక్ష్మీ ప్రియ, సిస్టర్ అంజన, జ్యోత్స్న రాణి పాల్గొన్నారు.



ఆయుష్ హాస్పిటల్‌లో...

నగరంలోని ఆయుష్ హాస్పిటల్‌లో వేడుకలు జరిగాయి. హాస్పటల్‌లో మహిళా సిబ్బంది, వైద్యులు, వైద్య సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ గీతా భాయి మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని అన్నారు. హాస్పిటల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జయలక్ష్మి మాట్లాడుతూ ఎంతో మంది మహిళలు ఉన్నత రంగాలలోనున్నారని అన్నారు. పురుషులతో ధీటుగా రాణిస్తున్నారు అని తెలిపారు .నేడు మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని పురుషులతో సమానంగా అన్ని అంశాలలో అవకాశం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, పాల్గొన్నారు.

హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యాన

ప్రజాశక్తి - విజయవాడ : పాయకాపురంలోని అక్షర నందన విద్యానికేతన్‌లో హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యాన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ వేడుకల్లో హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ మామిడి శ్రీనివాసరావు, అక్షర నందన విద్యానికేతన్ కరస్పాండెంట్ కళ్యాణి, ఎకెటిపిఎం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఆర్.సుబ్బలక్ష్మి, విశ్రాంత ఉపాధ్యాయినిరాలు సిహెచ్.పద్మావతి మాట్లాడుతూ మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలు రంగాల నుండి మహిళలను శాలువాలతో సత్కరించారు. హ్యాపీలైఫ్ ఫౌండేషన్ సెక్రటరీ ఐజాక్ శ్రీహాస్, ఉపాధ్యక్షులు దేవరకొండ సురేష్, విశ్రాంత ఎస్ఐ మంద వీరయ్య, బాపిరాజు పాల్గొన్నారు.



మహిళలను సత్కరిస్తున్న దృశ్యం

మహిళా చట్టాలు బలంగా ఉండాలి

- మహిళా దినోత్సవ వేడుకల్లో వక్తలు



మహిళా దినోత్సవ సభలో మాట్లాడుతున్న కలెక్టర్ సతీమణి కళ్యాణి

ప్రజాశక్తి-ఉయ్యూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఉయ్యూరు మండలంలో నాగాళ్ల రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పైన, స్త్రీ సాధికారతకు సమానత్వమే పునాదిపైన సదస్సు శనివారం నిర్వహించారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నాయకురాలు కీర్తి మాట్లాడుతూ ప్రపంచంలోనే చాలా దేశాలు స్త్రీ సమానత్వాన్ని అంగీకరించి దానికి అనుగుణంగా చట్టాలు రూపొందించాయి కానీ మనదేశంలో స్త్రీకి రక్షణ కల్పించడంలోనూ అలాగే సమానత్వంలోనూ చాలా వెనుకబడి ఉన్నార న్నారు. ఐద్వా నాయకురాలు నాగమణి మాట్లాడుతూ స్త్రీ సమానత్వం అలాగే మహిళా చట్టాలు బలంగా ఉండాలని తెలిపారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శివ నాగేంద్రం మహిళలను ఉద్దేశించి వారి ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడారు. సిఐటియు యూనియన్ జిల్లా నాయకులు బి రాజేష్ మాట్లాడుతూ కార్మిక వర్గంలో మహిళలు సమాన పనికి సమాన వేతనం లేకుండా పనిచేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికు రాలు కోటమ్మ, అంగన్వాడి యూనియన్ నాయకురాలు స్వర్ణ, కౌన్సిలర్ కోరాడ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

మహిళలు సాధికారత సాధించాలి

ప్రజాశక్తి-కంకిపాడు : యనమలకుదురు గ్రామంలో అమరావతి బాలోత్సవం ట్యూషన్ సెంటర్లో మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా సంఘం పెనమలూరు మండల కమిటీ అధ్యక్షురాలు షేక్ వలిబి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సభలో మహిళా సంఘం పెనమలూరు మండల కమిటీ నాయకురాలు షేక్ బీజాన్‌బి మాట్లాడుతూ మహిళలకు సమానత్వంతో పాటు సాధికారత కూడా సాధించాలని, దానికి మహిళలందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో మహిళలకు రక్షణ కల్పించాలని, మహిళల హక్కులు కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుమారి మహిళలపై పాటలు పాడి ఉత్సాహపరిచారు. ఈ సభలో లావు అనిత, అంగన్వాడి టీచర్ శైలజ,సైకం రమ్యకష్ణ, షేక్ కాసింబి, ప్రజానాట్యమండలి కష్ణాజిల్లా కార్యదర్శి షేక్ కాశీం, సిఐటియు పెనమలూరు మండల నాయకులు షేక్ మస్తాన్ వలి, రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయి లావు మాధవరావు, మహిళలు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ పోటీ పడాలి

కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మహిళా సంఘ జిల్లా ఉపాధ్యక్షురాలు రజిని పాల్గొన్నారు. మహిళలు పని ప్రదేశాలలో ఎటువంటి వివక్షకు గురికాకుండా తగు చర్యలు ప్రభుత్వాలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో మహిళా సంఘం నాయకులు సునీత, రామకోటమ్మ, దివ్య ప్రశాంతి, స్రవంతి, మరియమ్మ, సునీత,భారతి ప్రజా సంఘాల నాయకులు నరేష్, శివ శంకర్, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పురుషుని విజయం వెనుక మహిళ ఉంటుంది
జిల్లా కలెక్టర్ సతీమణి పృథ్వి కళ్యాణి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రతి పురుషుని విజయం వెనుక స్త్రీ మూర్తి హస్తం తప్పక ఉంటుందని జిల్లా కలెక్టర్ సతీమణి పృథ్వి కళ్యాణి అన్నారు. స్థానిక ఈడేపల్లిలోని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ సతీమణి పద్వి కళ్యాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలను గౌరవించేరోజు అని అన్నారు. ఒక మగవాడి విజయం వెనుక ఒక తల్లి, చెల్లి, అక్క, కూతురు ఇలా ఎవరో ఒక స్త్రీమూర్తి ఉండే ఉంటారన్నారు. వారి త్యాగాలను గుర్తిస్తూ వారి శక్తిని రెండింతలు చేసేలా ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ సూపరిండెంట్ ఆశాలత, యుటిఎఫ్,రాష్ట్ర కార్యదర్శి కె ఏ .ఉమ మహేశ్వరావు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షౌకత్ హుస్సేన్, బి.కనకరావు, జె.జాన్సి ,జె.లెనిన్ బాబు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రమాదేవి, ఐద్వా నగర కార్యదర్శి కె.సుజాత పాల్గొన్నారు.



గుడివాడలో చోడవరపు రూపను సత్కరిస్తున్న దృశ్యం



కంకిపాడు మండలం యనమలకుదురులో...



కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలో...

సాంఘిక సమానత్వం సాధించినప్పుడే
నిజమైన మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-గుడివాడ: సాంఘిక సమానత్వం సాధించినపుడే నిజమైన మహిళా దినోత్సవమని సమాజం ఎంతగా అభివద్ధి చెందినా, మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకి పెరగటం శోచనీయమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సభకు భారత ప్రజాతంత్ర మహిళా సంఘం కార్యదర్శి పి.రజని అధ్యక్షత వహించారు. యు.టి.యఫ్. కృష్ణాజిల్లా కార్యదర్శి ఎ.వరలక్ష్మి, ప్రజానాట్యమండలి అధ్యక్షురాలు పి.వీరమ్మ , డైట్ విశ్రాంత ప్రధానాధ్యాపకులు యం.విజి. ఆంజనేయులు, సాహితీ స్రవంతి అధ్యక్షులు సురేంద్ర, భారతీసమితి కార్యదర్శి యం.మాధవరావు, సాహితీ స్రవంతి నాయకులు అవిర్నేని వేంకటేశ్వరరావు, వై.కోటేశ్వరరావు, మహిళాసంఘం అధ్యక్షురాలు జి.యన్. యస్.కుమారి పాల్గొన్నారు. ఈసందర్భంగా వర్ధమాన కవయిత్రి, గాయని, చోడవరపు రూపని సత్కరించారు.



సైన్స్ ఎగ్జిబిషన్ పరిశీలిస్తున్న దృశ్యం

విశ్వభారతీలో ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక రాజేంద్రనగర్‌లోని విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ బి.బా లాజీ, విశ్వభారతి విద్యా సంస్థల ఛైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణలు ముఖ్య అతిథులుగా పాల్గొని సైన్స్ ఎగ్జిబిషను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన హ్యాండ్ మేడ్ రోబో, చంద్రయాన్ 3 నమూనాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా ఎంఈఓ బాలాజీ మాట్లాడుతూ విద్యార్థుల్లోని సజనాత్మకతను వెలికి తీసేందుకు విశ్వభారతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వభారతి డైరెక్టర్ మంజుల, ప్రిన్సిపల్ పద్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ప్రాంగణ ఎంపికల్లో 23 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : పాలిటెక్నిక్ వేదికగా ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ నుంచి 12 మంది, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ నుంచి 11 మంది విద్యార్థులు రూ.3 లక్షల వార్షిక వేతనంతో రొసెల్ టెక్సిస్ లిమిటెడ్, బెంగుళూరుకు ఎంపికయ్యారని ఏఏఎన్ఎం అండ్‌వివి ఆర్ఎస్ ఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ తెలిపారు. ఈనెల 6, 7, 8 తేదీల్లో కళాశాలలో ఆన్లైన్ రాత పరీక్ష, టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్ఆర్ ఇంటర్వ్యూ దశలను విద్యార్థులు విజయవంతంగా పూర్తిచేశారన్నారు. గత అకడమిక్ ఇయర్ 2023-24లో ఇదే కంపెనీలో 18 మంది విద్యార్థులు ఎంపిక కాగా, ఈ ఏడాది ఈ సంఖ్య 23కి పెరగడం విశేషమని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలిపారు. కొలువులు సాధించిన విద్యార్థులను, ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్స్ ఆఫీసర్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి ఎమ్.వినయ్‌ని, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి జి.వి.వి. సత్యనారాయణ కళాశాల ఛైర్మన్ డా.వల్లూరుపల్లి నాగేశ్వర రావు , సెక్రటరీ, కరెస్పాండెంట్ వల్లూరుపల్లి సత్యనారాయణ రావు తదితరులు అభినందించారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బెరకా ఫౌండేషన్ అధినేత, డాక్టర్ బి.ఎస్ కిరణ్ పాల్ ఆధ్వర్యంలో మచిలీపట్నం రైతు బజార్లో శనివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని రంగాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించాలన్నారు ఈ సందర్భంగా180 మంది మహిళలకు నూతన వస్త్రాలు, పండ్లు బహుకరించారు.కష్ణాజిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గొర్రిపాటి గోపీచంద్ రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్, లంకె బలి చక్రవర్తి, తెలుగుదేశం పార్టీ డివిజన్ ఇంచార్జ్ పివి ఫణికుమార్ పాల్గొన్నారు.



విద్యతోనే గుర్తింపు

- కృష్ణాజిల్లా హ్యూమన్ రైట్స్ జనరల్ సెక్రెటరీ నాగలక్ష్మి

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు నియోజకవర్గం తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని కానూరులో గల వశిష్ట జూనియర్ మహిళా కళాశాలలో ప్రపంచ మహిళా దినోత్స వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కృష్ణాజిల్లా హ్యూమన్ రైట్స్ జనరల్ సెక్రెటరీ చిల్లకూరి నాగలక్ష్మి మాట్లాడుతూ మహిళలు కుటుంబంలో పిల్లలను చిన్నప్పటి నుంచే మంచి పౌరులుగా తీర్చిదిద్దుతూ ఈ సమాజ మార్పుకి పాటుపడాలని కోరారు. విద్యతోనే ఏదైనా సాధ్యప డుతుందని, యువత చక్కగా చదువుకొని వృద్ధి చెందాలన్నారు.



విద్యార్థినులతో నాగలక్ష్మి

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక స్పష్టం చేశారు. అంతరాజతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో శనివారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక మాట్లాడుతూ ఒక మహిళను బలపరిస్తే సమాజం బాగుపడుతుందని సమాజం బాగుపడితే ప్రజలందరూ బాగుంటారని కాబట్టి సమాజం బాగుపడాలంటే మహిళలు ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు. స్త్రీ పురుషులు సమానమనే భావనతో మెలగాలని సూచించారు. మొదటి అదనపు జిల్లా జడ్జి చిన్నంశెట్టి రాజు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, కె వి రామకష్ణయ్య, అదనపు జిల్లా న్యాయ మూర్తి ఎస్. చిన బాబు, పోస్కో కోర్టు న్యాయమూర్తి,జి.వెంకటేశ్వర్లు, ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఏ .పూర్ణిమ, సిబ్బంది పాల్గొన్నారు



జిల్లా జడ్జిని సత్కరిస్తున్న దృశ్యం

ప్రోత్సహిస్తే ఏదైనా సాధిస్తారు

ప్రజాశక్తి- గన్నవరం : గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో విభిన్న రంగాల్లో రాణించిన మహిళలను ఘనంగా సన్మానించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కెవిఆర్ కిషోర్, న్యాయవాది తిరివీధి వెంకయ్య, నిడమర్తి సౌజన్య నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.



వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - వత్సవాయి : వేప కర్ర లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో యువకుడు మృతి చెందిన సంఘటన పెనుగంచిప్రోలు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు సమాచారం మేరకు పెనుగంచిప్రోలు చెరువు కట్ట వద్ద వేప కర్ర లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి పక్క చేనులో పడిపోయింది. వేప కర్రలు మీద పడటంతో ట్రాక్టర్ డ్రైవర్ డాక్టర్ కింద పడిపోయాడు. దీంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు నవాబు పేట గ్రామానికి చెందిన ఉమ్మడి నరసింహారావుగా పోలీసులు గుర్తించారు.

సుబాబుల్ ట్రాక్టరు ఢీకొని బాలుడు మృతి

నందిగామ : మండలం లింగాలపాడు తక్కెలపాడు గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందాడు. సుబాబుల్ లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ నకిరికంటి జోగేంద్ర (10)ను తన ఢీకొన్న ఘటనలో ఆ బాలుడు అక్కడికక్కడే మృతి చెందారు. లింగాలపాడు హరిజనవాడకు చెందిన జోగేంద్ర ప్రభుత్వ పాఠశాలలో 3 తరగతి చదువుకున్నాడు. సమాచారం శనివారం సెలవు రోజు కావడంతో రోడ్డుపై ఆడుకునేందుకు వెళ్లాడు. నందిగామ వైపు వస్తున్న సుబాబు లోడు ట్రాక్టర్ ఢీకొట్టడంతో బాలుడు అక్కడికక్కడే మతి చెందాడు. ఘటనా స్థలం వద్దకు పోలీసులు చేరుకుని కేసు నమోదు చేశారు. బాలుడి కుటుంబీకులు శోకసంద్రంలో మునిగిపోయారు.

ట్రాక్టర్లను టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

గంపలగూడెం: శుక్రవారం రాత్రి రెండు కాళ్ల ట్రాక్టర్లు వస్తుండగా, వెనుక నుండి వచ్చిన టిప్పర్ ఢీకొనడంతో ట్రాక్టర్ల డ్రైవర్లకు తీవ్ర గాయాలు అయినాయి. స్థానికులు కథనం మేరకు శుక్రవారం రాత్రి 10:00 సమయంలో చీమలపాడు నుండి గంపలగూడెం వైపు కంకర అరలోడు చేసి వస్తున్న రెండు కాళీ ట్రాక్టర్లు గంపలగూడెం వైపు వస్తుండగా,వినగడప తండా సమీపన ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో టిప్పర్ తో సహా వాహనాలు చెల్లాచెదురు కాగా, ట్రాక్టర్ డ్రైవర్ లైన వేల్పుల రామకష్ణకు రెండు కాళ్లు విరకగా, నల్లగట్ల అర్జున్ తలకు తీవ్రమైన గాయంతో పాటు, కాళ్లకు చేతులకు దెబ్బలు తగిలినట్లు చెప్పారు. 108లో ప్రథమంగా తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యానికై విజయవాడ ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు బంధువులు చెప్పారు. కాగా టిప్పర్ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు తెలిసింది. ఈ విషయమై విజయవాడ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాధితుడు వేల్పుల రామకష్ణ నుండి అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ ఐ ఎస్ శ్రీనివాస్ తెలిపారు.


వత్సవాయిలో డ్రైవర్


నందిగామలో బాలుడు


వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ఐసిడిఎస్ యుడిసికి శనివారం సిఐటియు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.రాము, చిలకల్లు ప్రాజెక్ట్ కార్యదర్శి టి.మధు కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు రకరకాల పెట్టుబడులు పెట్టి సెంటర్లు నిర్వహిస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు. అంగన్వాడీలకు వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కొరకు 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించామన్నారు. 42 రోజుల సమ్మె సందర్భంగా ఒప్పందంలో భాగంగా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, గ్రాట్యూటీ అమలుకు వెంటనే జీ.ఓ. విడుదల చేయాలని, (4) పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, టి.ఎ. బిల్లులు వెంటనే చెల్లించాలని తదితర డిమాండ్‌లు చేశారు. ఈ కార్యక్రమంలో సత్యవతి, భూలక్ష్మి పాల్గొన్నారు.

నైపుణ్యతను పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - మైలవరం : మెషిన్స్ లెర్నింగ్, లాట్ రంగాల్లో విద్యార్థులు నైపుణ్యతను పెంచుకోవాలని లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు పేర్కొన్నారు. కళాశాలలో 7 రోజులు సిఎస్ఇ (ఎఐఅండ్ఎంఎల్) డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 'మెషీన్ లెర్నింగ్ ఐఒటితో స్మార్ట్ సొల్యూషన్స్' అనే అంశంపై నిర్వహిస్తున్న వర్క్‌షాప్ శనివారంతో ముగిసింది. ఈ వర్కుషాపులో రీసోర్స్ పర్సన్స్‌గా ఎస్ ల్యాబ్స్ టెక్నికల్ టీం హాజరయ్యి విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

పిహెచ్‌సిలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శరత్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని వ్యాక్సినేషన్ రిజిస్టర్లు, వ్యా క్సిన్ నిల్వ కేంద్రాన్ని పరిశీలించి వైద్య సిబ్బంది పలు సూచనలు ఇచ్చారు. వేసవికాలంలో ఎండ లు ఎక్కువగా ఉన్నందువల్ల వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని ఉదయ సమయంలో మాత్రమే నిర్వహించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కనకదుర్గ భవాని, సూపర్వైజర్లు మధుసూదన్ రెడ్డి, సిహెచ్‌ఓ దీవెనమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

మెగా లోక్ అదాలత్

ప్రజాశక్తి- నందిగామ : రాజీ మార్గమే రాజమార్గమని కక్షిదారులు డబ్బును సమయాన్ని, ఆదా చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని, చట్టాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నందిగామ సబ్ కోర్టు జడ్జి సత్యలక్ష్మి, జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ లు పేర్కొన్నారు. నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయమూర్తి సత్య లక్ష్మి ప్రసన్న , నందిగామ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ పాల్గొని మాట్లాడారు.

197 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కోర్ట్ ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 197 కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జిఎం శైలజ మాట్లాడుతూ రాజీ పడటానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను రాజీ చేసుకొని సమయం డబ్బు ఆదా చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, పోలీస్ శాఖ వారు, కక్షిదారులు మైలవరం బాగా అసోసియేషన్ కార్యదర్శి వి.టి కిషోర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా చైతన్య యాత్ర : సిపిఎం


విజయవాడ 17వ డివిజన్‌లో యాత్ర

ప్రజాశక్తి - విజయవాడ :

రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజాచైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు సిపిఎం తూర్పు నగర కార్యదర్శి పుప్పాల కృష్ణ అన్నారు. ప్రజాచైతన్య యాత్ర రాణీగారితోట 17వ డివిజన్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం తూర్పు నగర కార్యదర్శి పుప్పాల కృష్ణ మాట్లాడుతూ రాణీగారితోట తారకరామానగర్‌లో సమస్యలను తెలుసుకుని అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కరించుకునేందుకు స్థానిక నాయకత్వం కలిసి ప్రజల వద్దకు వెళ్లారు. తారకరామానగర్‌లో వరద ముంపుకు గురికాకుండా రిట్కెనింగ్‌వాల్ నిర్మాణం పూర్తి చేశారన్నారు. రిటైనింగ్‌వాల్ నిర్మాణం పూర్తయినా ఇప్పటికీ ఈ ప్రాంత ఇళ్ళకు పట్టాలివ్వడం లేదన్నారు. గతంలో రిటైనింగ్‌వాల్ నిర్మాణం కోసం కొన్ని ఇళ్ళు తొలగించారని మిగతా కుటుంబాలు ఇక్కడే నివాసం ఉంటున్నాయని అన్నారు. ఈ ఇళ్ళకు పట్టాలు ఇవ్వాలని కోరారు. తారకరామానగర్‌లో కచ్చా డ్రైనేజీ నిర్మాణం చేపడతామని కమిషనర్ హామీ ఇచ్చినా ఇప్పటికీ నిర్మాణ రూపం దాల్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు టి.చంద్ర శేఖర్, నాయకులు వై.కష్ణ, కోటిరెడ్డి, ఆధాం, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

నందిగామ : మార్చి 8 నుండి 17వ తేదీ వరకూ యాత్రలలో గుర్తించిన సమస్యల పరిష్కారం కోరుతూ మార్చి 22వ తేదీ నుండి 28వ తేదీ వరకూ ప్రభుత్వ కార్యాలయాల వద్ద మహా ధర్నాలు అర్జీలు,సమర్పించనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ కార్యదర్శి కె.గోపాల్, జి గోపి నాయక్, వి రవిశేఖర్, ఎం శ్రీనివాస్,లాజర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



నాటుసారా నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి విస్సన్నపేట :

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం నాట్సార నిర్మూలన దిశగా ప్రారంభించిన నవోదయం 2.0 లో భాగంగా శనివారం వేమిరెడ్డిపల్లి తండా నూతిపాడు తెల్లదేవరపల్లి గ్రామాలలో గ్రామ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నాటు సారా నిర్మూలన మరియు సారా దుష్ఫలితాలపై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. గ్రామ సర్పంచ్ లు, వెలుగు సిబ్బంది మహిళల ఎస్‌హెచ్‌జి గ్రూప్ బుక్ కీపర్ గ్రామ సారా నిర్మూలన కమిటీ సభ్యులు ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్, వెంకట కుమార్ కృష్ణవేణి పాల్గొన్నారు.

ఎకో బ్లూ ఫ్లూయిడ్ ట్యాంకర్ ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ :

నందిగామ మండలం అడవి రావులపాడు రోడ్డు నందు కండ్రిక వద్ద శనివారం నాడు 30,000 లీటర్ల సామర్థ్యం కలిగిన ఎకో బ్లూ డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ ట్యాంకర్ ప్రారంభోత్సవం శనివారం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కష్ణకుమారి, ఎకో బ్లూ యాజమాన్యం మరియు కూటమి నేతలతో కలిసి కి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అనంతరం యాజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.



కూచి నాగినికి సన్మానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను ఏర్పాటు చేసిన వేడుకలో పెనుగంచిప్రోలు మండలం ముండ్లపాడు గ్రామానికి చెందిన కూచి మోహన రావు కుమార్తె కూచి నాగినిని సన్మానించారు. ఇటీవల ప్రకటించిన సిఎంఎ ఫలితాల్లో అల్ ఇండియా 12వ ర్యాంక్, సిఎ ఇంటర్ ఫలితాల్లో అల్ ఇండియా 45వ ర్యాంక్ సాధించడం ఈ ప్రాంతానికే గర్వకారణమన్నారు. జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, ఆయన సతీమణి విమల భాను చేతుల మీదుగా నాగినిని సన్మానించారు.

వీధిలైట్ల ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఐదో వార్డు కౌన్సిలర్ వి.మనోహర్ ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. బలుసుపాడు రోడ్డులో సోషల్ వెల్ఫేర్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ గర్ల్స్ సుమారు 600 మహిళా విద్యార్థినిలు అక్కడ చదువుకొని హాస్టల్లో నివసిస్తున్నారని స్టడీ క్లాసెస్, ట్యూషన్స్‌కు జగ్గయ్యపేట నుండి మహిళా టీచర్స్ కూడా సాయంత్రం, రాత్రి సమయాల్లో ఆ రోడ్డులో రాకపోకలకు వెళ్తుంటారని తెలిపారు. ఆ సమయంలో వారు ఇబ్బందులు పడుతున్నారని వీధిలైట్లు కిలోమీటర్ మేర ఏర్పాటు చేయాలని కోరారు.


మృతుడు రాజు

విద్యుదాఘాతంతో వేర్వేరు చోట్ల ఇద్దరు మృతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గౌరవరం గ్రామంలో అడవి పందులు కోసం కరెంటు తీగల ఉచ్చు ఏర్పాటు చేశారు. కంచికచర్ల గ్రామానికి చెందిన గొర్రెపాటి రాజు (44) గౌరవరంలో గల తమ తోడల్లుడు ఇంటికి పుట్టపుచూపుగా వచ్చాడు అందులో భాగంగా శుక్రవారం రాత్రి పొలానికి నీళ్లు పెట్టటానికి వెళ్ళాడు. పొలంలో ఏర్పాటు చేసిన కరెంటు తీగలు రాజుకు తలగటంతో అక్కడెక్కడికే మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


విద్యుదాఘాతంతో హెల్పర్ మృతి

జి.కొండూరు : మండలంలోని తెల్లదేవరపాడు గ్రామంలో విద్యుత్ షాక్ కు గురై హెల్పర్ మృతి చెందిన ఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తెల్లదేవరపాడు గ్రామంలో విద్యుత్ లైన్లు మరమ్మత్తులు చేసే క్రమంలో జార్ఖండ్‌కి చెందిన కార్మికుడు మనీష్(19) విద్యుత్ షాక్ గురై మృతిచెందాడు. గ్రామపంచాయతీ కార్యాలయం పక్కగా రైల్వే లైన్ వరకు ఉన్న డొంక రోడ్డు అభివృద్ధిలో భాగంగా రహదారికి ఎడమవైపు ఉన్న 11 కెవి విద్యుత్ లైన్ రహదారికి కుడివైపుకు మార్చేందుకు పనులు చేపట్టారు. ఈ క్రమంలో విద్యుత్ నిలుపుదల చేసినప్పటికీ విద్యుత్ సరఫరా కావడంతో షాక్‌కు గురై అపస్మారక స్థితిలో చేరుకున్నాడు. తోటి కార్మికులు, విద్యుత్ శాఖ సిబ్బంది సిపిఆర్ చేసి మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మనీష్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై విద్యుత్ శాఖ ఏఈ షఫీని వివరణ కోరగా విద్యుత్ సరఫరాను నిలిపివేసి పనులు చేస్తున్నప్పటికీ విద్యుత్ సరఫరా కావడంపై విచారణ జరుపుతామని తెలిపారు.


మృతుడు మనీష్

మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి

- అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో వక్తలు



మచిలీపట్నంలో జెడ్‌పి చైర్‌పర్సన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : ఏ ప్రభుత్వం అయినా మహిళలకు తగిన గౌరవం ఇచ్చి గుర్తించినప్పుడు ఆ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని చల్లపల్లి జెడ్పిటిసి సభ్యురాలు రాజులపాటి కళ్యాణి అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చల్లపల్లి మండల యువజన అధ్యక్షులు వెనిగళ్ళ తారక జగదీష్ ఆధ్వర్యంలో శనివారం పలువురు మహిళలను ఘనంగా సత్కరించారు. చల్లపల్లి జడ్పిటిసి సభ్యురాలు రాజులపాటి కళ్యాణి, వక్కలగడ్డ సర్పంచ్ వల్లూరు ఉమా, పురిటిగడ్డ సర్పంచ్ మాతంగి రమ్య, మాజేరు సర్పంచ్ కళ్లేపల్లి లక్ష్మి, చల్లపల్లి పంచాయతీ వార్డు సభ్యురాళ్ళు బళ్ల లలిత కుమారి, ఉప్పల వెంకటేశ్వరమ్మలను పూలమాలలు శాలువాలతో సన్మానించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోపిదేవి ద్వారకానాథ్, మత్తి రాంబాబు, నడకుదురు సర్పంచ్ గొరిపర్తి సురేష్, పాగోలు నాగ సీతారామరావు(ఫణి) పాల్గొన్నారు.

డిఎస్పి కి ఘన సత్కారం : అవనిగడ్డ డిఎస్‌పి తాళ్లూరి విద్యశ్రీని మహిళా దినోత్సవం సందర్భంగా చల్లపల్లి లయన్స్ క్లబ్ ప్రతినిధులు పూలమాలలు.. దుశ్శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రాయపాటి రాధాకష్ణ, కస్తూరి వెంకట వర ప్రసాద్, కోశాధికారి ముమ్మనేని నాని, జిల్లా కార్యదర్శి నర్రా సాయిబాబు పాల్గొన్నారు. అలాగే గోదావరి కష్ణా బ్యాంక్ చల్లపల్లి బ్రాంచ్ ప్రతినిధులు అవనిగడ్డ డీఎస్పీ తాళ్ళూరి విద్యశ్రీని సత్కరించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక ఎ.ఎ.ఎన్.ఎం అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ ఇ.ఎం స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ఉమేన్స్ ఫెడరేషన్ అధ్యక్షురాలు అక్కినేని వనజ పాల్గొని మహిళల అభ్యున్నతిపై తన సందేశాన్ని అందించారు. అనంతరం జరిపిన కుకింగ్ విత్‌ఔట్ ఫైర్, టెన్నికాయిట్, కారొమ్స్, మ్యూజికల్ చైర్స్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న 60 మంది పైగా విద్యార్థుల తల్లులను అభినందించి, పోటీలలో విజేతలకు వనజ బహుమతులు అందజేశారు. అలాగే స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పారిశుద్ధ్య మహిళా కార్మికులను ఎంపీడీవో టీ విజయ సారథి, కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు తదితరులు నూతన వస్త్రాలతో సన్మానించారు. అలాగే స్థానిక లయన్స్ చాలా భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నిమ్మగడ్డ శశికళను లయన్స్ సభ్యులు సన్మానించారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** ఇంటి బాధ్యత, ఉద్యోగ బాధ్యత సమతూకంతో నిర్వహిస్తున్న మహిళల శ్రమ వెలకట్టలేనిది అని ఆత్కూరు ఎస్సై చావా సురేష్ అన్నారు. మండలంలోని ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను ఎస్సై సురేష్, ఎ ఎస్సై రామారావులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ప్రజాశక్తి-గన్నవరం : మహిళలు ఆత్మ విశ్వాసం తో ముందడుగు వేస్తూ, సమాజంలో తమ స్థానానికి కొత్త అర్థాన్ని ఇస్తున్నారని బుద్ధవరం పంచాయతీ ఈవో ఎం.సరోజిని అన్నారు. స్థానిక పాలిటెక్నిక్ కాలేజ్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, గన్నవరం నిర్వహించిన మహిళా దినోత్సవ సమావేశంలో ఆమె ప్రసంగించారు. ఎన్జి టిఎఫ్ ఏ వో పద్మజ మాట్లాడుతూ మహిళా సాధికారత దేశం అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ కష్ణమోహన్, పాలిటెక్నిక్ కాలేజ్ ఫిజిక్స్ లెక్చరర్ లలిత రమ, పాల్గొన్నారు.

అలాగే మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ గన్నవరం శాఖ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళా మూర్తులను సత్కరించి ప్రశంసా పత్రాలు అందించారు. సత్కారాలు పొందినవారిలో ఎంపీడీఓ స్వర్ణలత, సర్పంచ్ నిడమర్తి సౌజన్య, రెడ్ క్రాస్ అధ్యక్షురాలు చిన్ని మాధవి, సంఘ సేవకురాలు ముక్కామల రజిత బదరీ విశాలాక్షి, లెప్రసీ సొసైటీ స్టేట్ కో ఆర్డినేటర్ మామిడి రాధిక, ప్రభుత్వాసుపత్రి డైరెక్టర్ సులోచన, సూపరింటెండెంట్ డాక్టర్ సారమ్మ, వైద్యులు రాణి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. ఝాన్సీరాణి, వీకే ఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ స్వర్ణకుమారి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షుడు మడుపల్లి బాలకష్ణ మూర్తి, కార్యదర్శి కర్రా వరప్రసాద్, సంయుక్త కార్యదర్శి వీ సం ప్రసాదరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గూడూరు :** గూడూరు మండలంలో జరిగిన కార్యక్రమంలో పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం శక్తి యాప్ తీసుకొచ్చామని అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కట్ట మునేశ్వర్ రావు, ఎన్ఎ బేగ్, పోతన రామోజీ, న్యాయవాది పుప్పాల ప్రసాద్, కొలపల్లి రజిని పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు లంకపల్లి లాజర్ ఆధ్వర్యంలో అన్నే పుష్పలీలా నరసింహారావు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇందిరాదేవిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నవభారత్ అధినేత షయ్యద్ గఫార్, చలపాక సత్యనారాయణ, జున్ను శ్రీనివాసరావు, మంగరాజు, నరసింహారావు, సాంబశివరావు, చొప్పల జోషి, చలసాని రాణి, పిన్నమనేని కవిత, రెడ్డి పద్మ, రమాదేవి, దుర్గ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏరియా అసుపత్రిలో పనిచేసే మహిళా వైద్యులను ఘనంగా సత్కరించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ గుడివాడ జోన్స్, కమిటి సభ్యులు సిహెచ్ దేవేంద్రుడుల ఆధ్వర్యంలో అన్నే పుష్పలీలా నరసింహారావు ప్రభుత్వ ఏరియా అసుపత్రి సూపరింటెండెంట్ ఇందిరాదేవి, విద్యాధరి, తదితరులను ఘనంగా సత్కరించారు. అలాగే మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే రాము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ సమాజంలోని మహిళలను గౌరవించడం మనందరి బాధ్యతన్నారు. ముఖ్యంగా కుటుంబంలోని మహిళలకు స్వతంత్రం ఇచ్చి వారికి ఆసక్తి ఉన్న రంగంలో ఎదగడానికి మనం ఆసరా ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ అసోసియేషన్ మహిళా విభాగ అధ్యక్షురాలు వాణి, కోశాధికారి జయంతి, ప్రముఖ వైద్యురాలు సుగుణవతి, సామాజికవేత్త కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిడిఓ బివై విష్ణు ప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మోపిదేవి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం దేవరకొండ శ్రీనివాసరావు, , సీసీలు హేమంత్, జ్యోతి వివోఏలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** స్థానిక టిడిపి కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మహిళా నేతలకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్, చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధిక, అవనిగడ్డ మోపిదేవి మాజీ ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, టిడిపి జిల్లా నాయకురాలు దీవి యుగంధరి, ప్రభుత్వ వైద్యశాల డైరెక్టర్ బచ్చు కష్ణకుమారి పాల్గొన్నారు. అదే విధంగా మండల టిడిపి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆర్థిక సహకారంతో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ చేతుల మీదుగా దుస్తులు అందజేశారు. గ్రామ సర్పంచ్ గో రుముచ్చు ఉమా, సీనియర్ నాయకులు బచ్చు వెంకట్నాథ్ ప్రసాద్, గుడివాడ శివరావు టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు యాసం లంకమ పాల్గొన్నారు. అదేవిధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనపరిచిన 11 మంది మహిళలకు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆమనగడ్డ బ్రాంచ్ చైర్మన్ గుడివాక శేషుబాబు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు ఏ వీర కుమారి, తాసిల్దార్ కార్యాలయం డిప్యూటీ తాసిల్దార్ మండలి కేశవి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ భోగాది సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం : విక్కుర్తి శ్రీనివాస్

సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కు ర్తి శ్రీనివాసరావు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఒకటవ వార్డులోని పాత ఎల్ఐసి బజార్లో గల విక్కు ర్తి కార్యాలయంలో శనివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విక్కుర్తి వీర రాఘవయ్య సతీమణి వియ్యమ్మను సత్కరించారు. న్యాయవాది విక్కుర్తి రామకష్ణ, బర్మా శ్రీనివాసరావు, బొప్పన రమణ, భూపతి నాంచారయ్య, లుక్క శ్రీనివాసరావు, బొప్పన హరికిరణ్ పాల్గొన్నారు



అవనిగడ్డలో..



ఉంగుటూరు మండలంలో...



గుడివాడలో..



చల్లపల్లిలో...



గూడూరు మండలంలో...



జాతీయ లోక్‌అదాలత్‌లో 10,428 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జాతీయ లోక్ అదాలత్ ద్వారా కష్ణా జిల్లాలో 10,428 కేసుల పరిష్కరించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక తెలిపారు. కార్యనిర్వాహక అద్యక్షలు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ రవినాథ్ తిల్హారి ఆదేశానుసారం కష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 41 లోక్ అదాలత్ బెంచ్లు ఏర్పాటు చేసి 10,428 కేసులు రాజీ ద్వారా పరిష్కారం చేశామన్నారు. వీటిలో మచిలీపట్నం కోర్టు ఆవరణలో 05 బెంచ్‌లను ఏర్పాటు చేశామన్నారు.కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో వారి వారి తగాధాలను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకున్నారన్నారు. వీటిలో 9674 క్రిమినల్ కేసులు,158,సివిల్ కేసులు,333 చెక్ బౌన్స్ కేసులు పరిష్కరించామన్నారు. మోటార్ వాహన ప్రమాద క్లెయిమ్ లకు గాను రూ. 8-3. కోట్లు నష్టపరిహారంగా ఇచ్చుటకు ఇన్సూరెన్స్ కంపెనీలు అంగీకరించాయన్నారు.164 ప్రి లిటిగేషన్ కేసులు పరిష్కరించి అవార్డులు జారీచేశామన్నారు. మచిలీపట్నం కోర్టులలో 1612 కేసులు, విజయవాడ కోర్టులలో 5093 , గుడివాడ కోర్టులలో 754 , నందిగామ కోర్టులలో 239 , నూజివీడు కోర్టులలో 228 , మైలవరం కోర్టులలో 197 , జగ్గయ్యపేట కోర్టులలో 469 , బంటుమిల్లి కోర్టులలో 117, కైకలూరు కోర్టులలో 788 , తిరువూరు కోర్టులలో 21. , గన్నవరం కోర్టులలో 156 కేసులు, అవనిగడ్డ కోర్టులలో 228 356 కేసులు, 170 , మొవ్వ కోర్టులలో356,ఉయ్యూరు కోర్టులలో170, కేసులు పరిష్కరించినట్లు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అయిన కె.వి. రామ కష్ణయ్య తెలిపారు. ఈ లోక్ ఆదలత్ లలో ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రాలకు రక్షణ కరువు



విద్యుత్ ఫీజులు తీసేసిన దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : గామీణ పేదల ఆరోగ్య రక్షణ కొరకు గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉప కేంద్రాలకు రక్షణ కరువయ్యాయి. మండల పరిధిలోని వెలివోలు గ్రామంలో అంగనవాడి, సిబి సి ఎన్ సి పాఠశాల, కమ్యూనిటీ హాల్, వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉప కేంద్రానికి రక్షణ కరువైందని ఆరోగ్య కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఉప కేంద్రంలో ఆకతాయిలు అల్లరి ఎక్కువగా ఉందని ఆవేదన చేస్తున్నారు. ఈ కేంద్రంలో 108, 104 సర్వీసులతో పాటు నిత్యం ఆరోగ్య సహాయ కార్యకర్త,ఏఎన్ఎం రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వం ఉప ఆరోగ్య కేంద్రానికి పక్కా భవనం ఏర్పాటు చేసి విద్యుత్, నీటి సరఫరా ఏర్పాట్లను చేశారు. కానీ ఇటీవల కాలంలో నీటింపు కుళాయిలను ఊడదీసి వేయటం, విద్యుత్ మోటార్ ఫీజులను తీసివేయటం ఆకతాయిలకు అలవాటుగా మారిందని ఉపకేంద్రం కార్యకర్తలు విచారం వ్యక్తం చేస్తున్నారు. గతంలో వాటర్ సరఫరా పంపు విరగగొట్టిన, విద్యుత్ ఫీజులు తీసివేసిన సొంత డబ్బులతో వాళ్ల ఏర్పాటు చేసుకున్నట్లు ఆరోగ్య కార్యకర్తలు స్పష్టం చేశారు. చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న తమకు అదరపు భారం పడిందని ఆవేదన చెందుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రయత్నం చేస్తున్న మా సేవలకు ఆకతాయిలు అడ్డంకులు ఏర్పడుతున్నారని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆకతాయిలా ఆటలు అరికట్టాలని కోరుతున్నారు

టొయోటా హైలక్స్ బ్లాక్ ఎడిషన్ పరిచయం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను విడుదల చేస్తున్నట్లు టొయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రతినిధి ఎం. పరమేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు . ఇది ఒడిదుడుకుల రోడ్లు, రోజువారీ నగర వినియోగానికి, ఆఫ్-రోడింగ్ అడ్వెంచర్ డ్రైవ్‌లకు బాగా సరిపోయే విధంగా ఉంటుందని అన్నారు . అద్భుతమైన జీవనశైలి యుటిలిటీ వాహనాన్ని కోరుకునే కస్టమర్ల కోరికలను తీర్చడానికి, అభివద్ధి చెందుతున్న కస్టమర్ అంచనాలను కొనసాగించడానికి రూపొందించబడింది అని తెలిపారు. కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్ దాని సంప్రదాయ దఢత్వం, శక్తి, పనితీరును నిలుపుకుంటూ దూకుడు, అధునాతనమైన ఆల్-బ్లాక్ థీమ్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.అని తెలిపారు. వివరాలకు టొయోట కిర్లోస్క ర్ డీలర్ నందు సంప్రదించవచ్చు అని తెలిపారు.

పైపులైన్లకు మరమ్మతులు



ప్రజాశక్తి - వన్‌టౌన్ : 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో నీటి పైపుల లీకేజీ మరమ్మతులు శనివారం నిర్వహిం చారు. ఈ మేరకు ఆ పనులు సిపిఎం ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ ప్రాంతంలో పలుచోట్ల పైప్ లైన్లు లీకేజీలు కావడంతో పైప్ లైన్లు కొత్తవి వెయ్యాలని కమిషనర్‌కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.దీనిపై స్పందించిన కమిషనర్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి వాటర్ పైప్లైన్ పనులు చేయుటకు రూ.43 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. మంజూరు చేసిన పనులను పూర్తి చేసేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రంగు మారి వస్తున్న మంచినీటి సరఫరాను సరిచేసి మంచినీరు నాణ్యమైన నీరు అందించాలని కోరారు.



నృత్య కళార్చన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సకల కళలకు ఆరాధ్యదేవతయైన ఆది పరాశక్తి, జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ వారి సన్నిధిలో నూతన రాజగోపురం ప్రాంగణంలో శనివారం ఆలయ సంప్రదాయ ఆంధ్ర నృత్యప్రదర్శన జరిగింది. శ్రీ నటరాజా నృత్యాలయం, విజయవాడకు చెందిన కళాబృందం అమ్మవారికి నృత్య కళార్చన నిర్వహించారు. నృత్యాచార్య రాయన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మూషిక వాహన, ముద్దు గారే యశోద, అలరింపు, దశావతారాలు, కైలాసవాసా తదితర కీర్తనలకు 17 మంది కళాకారులు లయబద్ధంగా నృత్య ప్రదర్శన చేశారు. ప్రదర్శన అనంతరం కళా బృందానికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించి, ప్రసాదాలు అందజేశారు.

ఎంఎస్‌ఎంఇ రుణాలపై అవగాహన

ప్రజాశక్తి - భవానీ పురం : ఎంఎస్‌ఎంఇ రుణాలపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. 39వ డివిజన్ టిడిపి డివిజన్ అధ్యక్షులు రేగళ్ల లక్ష్మణ రావు ఆధ్వర్యంలో కాపు ఎంఎస్‌ఎంఇ రుణాలు, బిసి కార్పొరేషన్ రుణాలు, పిఎంఇజి సబ్సిడీ లోన్లపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకు మల్లికార్జున యధవ్, డాక్టర్ విశ్వనాధం, డివిజన్ కార్యకర్తలు, రెంటపల్లి రవి, నక్క కృష్ణ, రామిశెట్టి విజయ్, శివశర్మ, ముఖ్య నాయకులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

వెటర్నరీ విద్యార్థుల గోడు పట్టదా !

వెటర్నరీ విద్యార్థుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి పట్టడంలేదు. తమకు స్టైఫండ్ పెంచాలని గత 34 రోజులుగా వెటర్నరీ విద్యార్థులు తరగతులు బహిష్కరించి ఆందోళన చేస్తున్నా చెవిటి వాని ముందు శంఖం ఊదిన చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. గన్నవరం వెటర్నరీ కళాశాల విద్యార్థులు స్వయానా మంత్రి లోకేష్‌ను కలిసి సమస్య చెప్పుకుంటే ఇదిగో చేస్తామని తప్ప స్పందించిన పాపాన పోలేదు. అసెంబ్లీ సమావేశాల్లో తమ సమస్యకు పరిష్కారం చూపుతారని ఎదురుచూసిన విద్యార్థులకు నిరాశే ఎదురవుతోంది. 2013లో వెటర్నరీ విద్యార్థుల స్టైఫండ్‌ను రూ.7వేలకు పెంచారు. అదీ సక్రమంగా విద్యార్థులకు ఇవ్వడం లేదు. అంతేగాక ప్రస్తుతం ఖర్చులు పెరగడంతో స్టైఫండ్‌ను రూ.25 వేలకు పెంచాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ఏళ్ల తరబడి పాలకులు స్పందించకపోవడంతో ప్రత్యక్ష పోరాటంలోకి దిగారు. ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు విద్యార్థులు అనుమతి కోరగా, సచివాలయానికి వెళ్లడానికి వీల్లేదని పోలీసు ఉన్నతాధికారాలు హుకుం జారీ చేశారు. దీంతో విద్యార్థులు కళాశాలలో ఆందోళన కొనసాగిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెటర్నరీ విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపుతానని చెప్పిన మాటలు.. నీటి మూటలుగానే మిగిలిపోయాయి. ఫిబ్రవరి 14న విమానాశ్రయంలో పవన్ కళ్యాణ్‌ని కలిసి విద్యార్థులు వినతిపత్రం ఇచ్చారు. వినతిపత్రం తీసుకున్న ఆయన కనీసం మాట్లాడకుండా వెళ్లిపోయారు. ఈనెల 7న పవన్ కళ్యాణ్ గన్నవరం వస్తున్నారని తెలుసుకున్న విద్యార్థులు ఆయనను మరోసారి కలిసేందుకు ప్రయత్నించారు. అయితే గన్నవరం రావాల్సిన పవన్

వీక్షణం

కళ్యాణ్ కార్యక్రమం రద్దయినట్లు అధికారులు ప్రకటించారు. పవన్ కళ్యాణ్ వస్తే ఆయనను కలవడానికి వీల్లేదని పోలీసులు ముందే హెచ్చరికలు చేసిన విషయం తెలిసింది. అయితే విద్యార్థులు మాత్రం పట్టు వదలకుండా పోరాడుతూనే ఉన్నారు. ఇంకా పశు సంవర్ధక, వ్యవసాయ శాఖ మంత్రితోపాటులు పలువురు మంత్రులను విద్యార్థులు కలిసి తమ సమస్యను పరిష్కరించాలని విన్నవించినా సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉండిపోయింది. రాష్ట్రంలో గన్నవరం వెటర్నరీ కళాశాలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. గతంలో పలు సమస్యలపై విద్యార్థులు నెలలపాటు పోరాటం చేసిన చరిత్రా ఉంది. పాలకులు దిగొచ్చి సమస్య పరిష్కరించే వరకు మొక్కవోని దీక్షతో విద్యార్థులు పోరాటం చేశారు. కేసులకు కూడా భయపడలేదు. అప్పుడు అధికారులు, ప్రభుత్వం దిగి వచ్చి విద్యార్థుల సమస్యలు పలు సమస్యలను పరిష్కరించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు కూడా విద్యార్థులు పట్టువదలని విక్రమార్కుడిలా తమ ఆందోళనను కొనసాగిస్తున్నారు. అయితే ఆందోళనను విచ్ఛిన్నం చేసేందుకు కళాశాల యాజమాన్యం మెస్‌కు తాళం వేసింది. దీంతో విద్యార్థులు ఆగ్రహించి ఖాళీ ప్లేట్లతో నిరసన తెలిపారు. దీంతోపాటు కళాశాల గేట్లకు తాళాలు వేశారు. దీంతో అధ్యాపకులు, ప్రిన్సిపాల్ వచ్చి విద్యార్థులతో చర్చించారు. ఉన్నతాధికారుల దష్టికి సమస్యను తీసుకెళతామని, వారి నుంచి సానుకూల స్పందన వస్తుందని చెప్పారు. దీంతో విద్యార్థులు కళాశాల గేట్ల తాళాలు తీశారు. కానీ తమ సమస్యపై ప్రభుత్వం, అధికారులు కాలయాపన చేస్తున్నారని విద్యార్థులు మండిపడుతున్నారు.

– ఎన్.శ్రీనివాస్, గన్నవరం

మలబార్‌లో వెండి ఆభరణాల ప్రదర్శన



ఆభరణాలు ప్రదర్శిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూంలో వెండి ఆభరణాల ప్రదర్శనను ప్రారంభించినట్లు షోరూం మార్కెటింగ్ మేనేజర్ ఖాసిం తెలిపారు. ఈ సందర్భంగా శనివారం షోరూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ ప్రదరనలో భాగంగా, వెండి సామాగ్రి, పట్టీలపై 25 శాతం వరకు తగ్గింపు, వెండి ఆభరణాల ఎంఆర్పీ విలువపై 10శాతం వరకు తగ్గింపు ఉందన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ విజయవాడ షోరూంలో ఈ నెల 8 మార్చి నుండి 17 మార్చి2025 వరకు జరుగుతుందని షోరూం తెలిపారు. కచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు, ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదరక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ అందిస్తున్నట్లు తెలిపారు. వజ్రాల మార్పిడిపై 100 శాతం విలువ, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మారుతో ధృవీకరించబడిన సభమైన హెచ్‌యుఐడి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం మార్కెటింగ్ మేనేజర్ ఖాసీమ్, మజునేదా, దీపిక, జ్యోతి, సింధుజా, సుధ, షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర విధానంతోనే ఆర్థికాభివృద్ధి : ప్రొఫెసర్ భానుమూర్తి



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : భారతదేశం మూడో అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా ఎదిగే క్రమంలో ఆర్థిక వృద్ధి రేటు 8 శాతం పైగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మద్రాస్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.ఆర్.భానుమూర్తి అన్నారు. శనివారం విజయవాడ లోని పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వెబినార్ హాలులో ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ అసోసియేషన్ రెండు రోజులపాటు నిర్వహించే 41వ వార్షిక సదస్సును ఆయన ప్రారంభించారు. డాక్టర్ భానుమూర్తి ప్రారంభోపన్యాసం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్, సదస్సు సమన్వయకర్త డాక్టర్ మేకా రమేష్ మాట్లాడుతూ సంపద సృష్టి, సంక్షేమ పథకాల మధ్య సమన్వయంతోనే సంతులిత అభివృద్ధి సాధ్య పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ అసోసియేషన్ చైర్మన్ ప్రొఫెసర్ ఎల్.కృష్ణమోహనరావు, అధ్యక్షుడు ప్రొఫెసర్ టీ.యల్.యన్. స్వామి, సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ సైన్సెస్ (సెస్) డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.గలాబ్, సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, కళాశాల ఆర్థిక శాస్త్ర విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

17న విజయవాడలో మహాధర్నా



రూరల్ ప్రాంతంలో ప్రచారం చేస్తున్న దృశ్యం

విజయవాడ : 17న విజయవాడలో నిర్వహించబోయే ధర్నా జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. ఎపి గ్రామపంచాయితీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పిలుపు ప్రసాదంపాడు, రామవరప్పాడు, నిడమనూరు , గూడవల్లి గ్రామపంచాయతీలో మహా ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, గుర్తింపుకార్డు, పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాదబీమా, టెండర్ల విషయంలో హైకోర్టు తీర్పులు అమలు, 132, 142, 680 జిఒలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని సుమారు 13,500 గ్రామ పంచాయతీలలో మూడుకోట్ల మంది ప్రజలకు 28,000 మంది కార్మికులు సేవలందిస్తున్నారని, రాష్ట్రంలోనూ పాలకులైతే మారుతున్నారు, జెండాలు మారుతున్నాయి కానీ పంచాయతీ కార్మికుల జీవితాల్లో మాత్రం ఏ మార్పులేదన్నారు. కార్మికులకు గత 8 ఏళ్లుగా ఒక్క పైసా కూడా జీతాలు పెంచలేదన్నారు. బకాయిజీతాలు అడిగితే పొట్టమీద దెబ్బకొడుతున్నారన్నారు. ఇప్పటికైనా టిడిపి కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల కుటుంబాలను దారిద్ర్యం నుండి గట్టెక్కించాలని కోరారు. గత 8 ఏళ్లుగా జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా జిఓఎంఎస్ నెంబర్ 36, ది 1-3-2024 ప్రకారం పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి చెల్లించాలని, అక్రమంగా తొలగించిన వారందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, పార్ట్ టైమర్స్‌కు ప్రభుత్వమే ఎంటిఎస్ వేతనాలు చెల్లించాలని పనిముట్లు, కిట్లు సకాలంలో అందించాలని పలు డిమాండ్‌లు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు విజయవాడ రూరల్ మండల కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సెన్సోడైన్ గిన్నిస్ రికార్డ్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ప్రముఖ నోటి సంరక్షణ బ్రాండ్ సెన్సోడైన్, 24 గంటల్లో అత్యంత ఎక్కువ దంత పరీక్ష పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డును నెలకొల్పింది. అని సంస్థ ప్రతినిధి విక్రమ్ సేథ్ తెలిపారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. 27 వేల మందికి పైగా వ్యక్తులు దంత పరీక్షలు తమ వద్ద చేయించుకున్నారు. అని తెలిపారు .ఇది చురుకైన నోటి సంరక్షణ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. అని తెలిపారు .తన నిబద్ధతను మరింత ముందుకు తోడ్కొని వెళ్లేందుకు సెన్సోడైన్ కొత్తగా విడుదల చేసిన రూ. 20 ధరకు లభించే చిన్న టూత్‌పేస్ట్ ప్యాక్‌ను కూడా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.వరల్డ్ ఓరల్ హెల్త్ డే క్యాంపెయిన్‌కు ముందు సెన్సోడైన్ నెలకొల్పిన ఈ రికార్డు ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవ ప్రచారానికి నాంది పలికిందనిఅన్నారు.

ఉత్తమ మహిళా వ్యవసాయ అధికారిగా రాజ్యలక్ష్మీ

ప్రజాశక్తి - విస్సన్నపేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ మహిళ వ్యవసాయాధికారిగా జి.రాజ్యలక్ష్మి గౌరవ జిల్లా కలెక్టర్ జి లక్ష్మీశ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మండల అధికారులు కార్యాలయం సిబ్బంది మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విసన్నపేట మండలం తెల్లదేవరపల్లి గ్రామం లో వేసవి కాలం మొదలై ఎండల తీవ్రత వడగాల్పులు అధికంగా ఉండడంతో ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి శనివారం గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయల సురేష్ వేగి రాజా , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.